RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 267 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

శనివారం 04, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## రెండేళ్ల తరవాత అసెంబ్లీకి గవర్నర్ రాక


### తమిళసైకి స్వయంగా స్వాగతం పలికిన కెసిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి3(ప్రజామంటలు):** రెండేళ్ల తర్వాత గవర్నర్ తమిళిసై తెలంగాణ అసెంబ్లీలో అడుగు పెట్టారు.

గతేడాది సాంకేతిక కారణాలతో గవర్నర్ ప్రసంగం లేకుండానే అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. ఈ ఏడాది

మిగతా... 2లో







# దేశానికి ఆదర్శం తెలంగాణ

- తెలంగాణలో అద్భుత ప్రగతి
- అన్నిరంగాల్లోనూ గణనీయమైన ప్రగతి
- విద్యుత్, తాగు,సాగునీటి రంగాల్లో విప్లవం
- దేశానికి ఆదర్శంగా నిరంతర విద్యుత్
- పచ్చగా కళకళలాడుతున్న తెలంగాణ గ్రామాలు
- అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల స్వావలంబన అభివృద్ధికి కృషి
- కెసిఆర్ దక్షతకు తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి
- అసెంబ్లీ భయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళసై ప్రసంగం

**హైదరాబాద్,ఫిబ్రవరి3(ప్రజామంటలు):** తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని గవర్నర్ తమిళిసై అన్నారు. దేశ ధాన్యాగారంగా తెలంగాణ ఆవిర్భవిస్తోందని చెప్పారు. సీఎం కేసీఆర్ పరిపాలన దక్షత, ప్రజా ప్రతినిధుల కృషితో రాష్ట్రం ముందుకెళ్తోందన్నారు. తెలంగాణ అపూర్వ విజయాలను సాధించిందన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరాతో తెలంగాణ విరాజిల్లుతోందని, తాగునీటి సమస్యల కోసం తల్లడిల్లిన పరిస్థితుల నుంచి తెలంగాణ బయటపడిందని తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికి ఉచిత తాగునీటి సరఫరా జరుగుతోందని అన్నారు. ఒకప్పుడు పాడుబడిన తెలంగాణ గ్రామాలు ఇప్పుడు కళకళలాడుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల స్వాలంబనఅభివృద్ధికి కృషి జరిగిందని తమిళిసై సౌందరరాజన్ అన్నారు. సీఎం కేసీఆర్ సారధ్యంలోని తెలంగాణ ప్రభుత్వం, గవర్నర్ తమిళిసై మధ్య కొంతకాలంగా మాటల యుద్ధం.. కోర్ట్ జోక్యంతో బడ్జెట్ సమావేశాలకు ఆహ్వానం.. గవర్నర్ ఏం మాట్లాడబోతున్నారనే ఉత్కంఠ పరిణామాల నమస్కరించి గవర్నర్ తమిళిసైకి స్వయంగా స్వాగతం పలికారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై తెలుగులో కాళోజీ మాటలను ప్రస్తావిస్తూ ప్రసంగం మొదలుపెట్టారు.



మధ్య తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ పెట్టుబడులకు స్వర్గధామం మారిందన్నారు. పచ్చదనంలో ప్రపంచ దేశాల ప్రశంసలు పొందుతోందని,

## సుప్రీంకోర్టుకు మరో ఐదుగురు జడ్జీలు

- కొలీజియ సిఫార్సుల మేరకు నిర్ణయం
- సుప్రీంకు తెలిపిన అటార్నీ జనరల్
- ఆమోదంలో ఆసల్యంపై మండిపడ్డ ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(ప్రజామంటలు):** త్వరలో ఐదుగురు నూతన జడ్జీలను నియమకానికి కేంద్రం గ్రీన్‌సిగల్ ఇవ్వనుంది. జడ్జీల నియామకంలో జాప్యంపై దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కొలీజియం సిఫారసు చేసిన ముగ్గురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులు, ఇద్దరు న్యాయమూర్తులను సుప్రీంకోర్టుకు పదన్నోతి కల్పించే అంశాన్ని క్లియర్ చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. ఐదుగురు జడ్జీల నియామకంపై త్వరలో స్పష్టత వస్తుందని కేంద్రం వెల్లడించింది. దీంతో సిజెఐతో కలిపి సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యా బలం 32కి చేరుతుంది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 27 మంది న్యాయమూర్తులు ఉన్నారు. రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పంకజ్ మిథాల్, పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజరు కరోల్, మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి.వి. సంజరు కుమార్, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి అసదుద్దీన్ అమానుల్లా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మనోజ్ మిశ్రాలను సుప్రీంకోర్టుకు గతేడాది డిసెంబర్



13న కొలీజియం సిఫారసు చేసిన సంగతి తెలిసిందే. ఐదుగురు హైకోర్టు న్యాయమూర్తులకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పిస్తూ 2022 డిసెంబర్‌లో సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫార్సులకు కేంద్రం త్వరలోనే క్లియరెన్స్


## చర్చించాల్సిందే...

- రెండోరోజూ పార్లమెంటులో ప్రకంపనలు
- ఆదానీ వ్యవహారాంపై చర్చకు విపక్షం పట్టు
- ఆందోళనల మధ్య పార్లమెంట్ సోమవారానికి వాయిదా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(ప్రజామంటలు):** వరుసగగా రెండో రోజూ ఆదానీ వ్యవహారం పార్లమెంటును కుదిపేసింది. ఉభయసభల్లో చర్చకు విపక్షం పట్టుబట్టగా తొలుత మధ్యాహ్నం 2గంటల వరకు ..తరవాత సోమావారానికి ఉభయసభలు వాయిదా పడ్డాయి. దేశ ఆర్థికి రంగాన్ని కదిపేస్తున్న ఈ ఘటనపై చర్చించాల్సిందేనని విపక్షాలు పట్టుబట్టాయి. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ గౌతమ్ అదానీ వ్యవహారం పార్లమెంటును కుదిపేసింది. మార్కెట్‌లలో అదానీ గ్రూప్ డీలాపడినందున ప్రభుత్వరంగ బ్యాంకులు, ఎల్‌ఐసీ భారీగా నష్టపోయే ప్రమాదం ఉండటంతో లోక్‌సభలో,



రాజ్యసభలో అదానీ వ్యవహారంపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం అంశాలపై కూడా చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దాంతో ఉభయసభల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. లోక్‌సభలో స్పీకర్, రాజ్యసభలో చైర్మన్ సభను అదుపులో పెట్టే




## బిబిసి డాక్యకుంమెంటరీ నిషేధంపై విచారణ

- కేంద్రానికి సుప్రీం నోటీసులు..
- 3 వారాల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3(వెలుతురు):** కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రధాని మోడీపై బీబీసీ డాక్యుమెంటరీని కేంద్రం నిషేదించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన అప్పీళ్లపై సుప్రీంకోర్టు శుక్రవారం విచరణకు చేపట్టి, కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. బీబీసీ డాక్యుమెంటరీ ఇండియా ది క్వశ్చన్ ను నిషేధిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీం విచారణ జరిపింది. పిటిషన్లను విచారించిన సుప్రీం చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం 3 వారాల్లోగా వివరణ ఇవ్వాలని కేంద్రాన్ని ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఏప్రిల్‌లో విచారిస్తామని చెప్పింది. 2002 గుజరాత్ అల్లర్లపై రూపొందించిన వివాదాస్పద

## బడ్జెట్ కేటాయింపుల్లో డొల్లతనం

- హామీల అమలులో ప్రజలకు మోసం
- దళిత సిఎం నుంచి ..దళితబంధు వరకు అన్నీ మోసాలే
- ఆచరణలో విఫలమయ్యారంటూ కెసిఆర్‌కు రేవంత్ లేఖ

**హైదరాబాద్,ఫిబ్రవరి3(ప్రజామంటలు):** సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన హామీలు... బడ్జెట్‌లో నిధుల కేటాయింపు గురించి లేఖలో రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ నెరవేర్చలేదని గుర్తుచేశారు. గడిచిన నాలుగేళ్లలో రెండు విడతల్లో కలిపి మొత్తం మీద మాఫీ చేసింది కేవలం రూ.3,881 కోట్లు మాత్రమేనని.. ఇంకా రూ.20,857 కోట్లు మాఫీ కోసం రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. దళిత సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేశారన్న రేవంత్ రెడ్డి.. తొలి దళిత ముఖ్యమంత్రి మొదలు, ప్రతీ కుటుంబానికి మూడెకరాల భూమి వరకు ఒక్కటంటే ఒక్క హామీని నెరవేర్చలేదని లేఖలో ఎత్తి చూపారు. ప్రస్తుతం దళితబంధు పేరుతో ఆ వర్గాలను మరోసారి వంచించేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. పథకం అమలు తీరు చూస్తే ఊరికో కోడి... ఇంటికో ఈక అన్నట్లు తయారైందని ఎద్దేవా చేశారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగానే నీరుగార్చినట్లు కనిపిస్తోందంటూ రేవంత్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. రూ.35,200 కోట్లతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం ప్రస్తుతం రూ.60 వేల కోట్లకు చేరిందన్నారు. గత బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు కేవలం రూ.1,225 కోట్లు మాత్రమేనని.. ఇలా కేటాయింపులు చేస్తే ఈ ప్రాజెక్టు మరో 60 -70 ఏళ్లకు కూడా పూర్తి కాదంటూ అసహనం వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్లపై గడిచిన తొమ్మిదేళ్లుగా ప్రజలను ఊరిస్తూనే ఉన్నారన్నారు. తొమ్మిదేళ్లలో మంజూరు చేసిన ఇళ్లు కేవలం 2,97,057 మాత్రమేనని.. ఇందులో 2,28,520 నిర్మాణం మొదలవగా లబ్దిదారులకు అందజేసినవి కేవలం 21 వేలు మాత్రమేనని పేర్కొన్నారు. సొంత జాగా ఉన్న వాళ్లకు





## 6న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థికమంత్రి

- నేడు గవర్నర్ ప్రసంగంపై చర్చ

హైదరాబాద్,ఫిబ్రవరి3(ప్రజామంటలు): ఈ నెల 6న ఆర్థిక మంత్రి హరీష్‌రావు అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. ఈ మేరకు బిఎసి సమావేశంలో నిర్ణయించారు. అసెంబ్లీ సమావేశాల నిర్వాహణపై స్పీకర్ పోచారం అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో సమావేశాల నిర్వహణపై చర్చించారు. శనివారం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చేపట్టాలని నిర్ణయించారు. 7న అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 8న బడ్జెట్, పద్దులపై చర్చించనున్నారు. 25 రోజుల పాటు బ్జడెట్ సమావేశాలు నిర్వహించాలని బీఏసీ సమావేశంలో కాంగ్రెస్ కోరినట్లు తెలుస్తోంది. భేటీలో భట్టి విక్రమార్క ప్రొటోకాల్ సమస్యను ప్రస్తావించినట్లు సమాచారం. చాలా సమస్యలపై చర్చ జరగాల్సి ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేయగా.. బడ్జెట్ పై చర్చ అనంతరం మిగతా అంశాలపై చర్చిద్దామన్న ప్రభుత్వం చెప్పినట్లు తెలుస్తోంది.

## గవర్నర్ ప్రసంగంలో గొప్పలు తప్ప..ఏమీ లేదు

- 24 గంటల కరెంట్ ఎక్కడుందో చెప్పాలి
- పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదు
- ధరణిపై ఎందుకు ప్రస్తావించలేదు: ఈటెల విమర్శలు

**హైదరాబాద్,ఫిబ్రవరి3(ప్రజామంటలు):** ప్రభుత్వం చేసిన తప్పులను గవర్నర్‌తో చెప్పించారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మండిపడ్డారు. వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఎక్కడ ఇస్తున్నారని ప్రశ్నించారు. పంటలు ఎండిపోతున్నాయన్నా పట్టించుకోవడం లేదన్నారు.



## మరోమారు ఈ ఎన్నికల్లో మోసపోవద్దు

- రైతులను దగా చేసిన కెసిఆర్‌కు బుద్ది చెప్పాలి
- పాదయాత్రలో వైఎస్ షర్మిల విమర్శలు

**వరంగల్,ఫిబ్రవరి3(ప్రజామంటలు):** తెలంగాణలో అప్పు లేని రైతు లేడని వైఎస్‌ఆర్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. రైతు రుణమాఫ్పీ పేఉతో మోసం చేశారని మండిపడ్డారు. రెండోరోజు వరంగల్ జిల్లా నెక్కొండ నైట్ క్యాంప్ నుంచి పాదయాత్ర ప్రారంభించిన వైఎస్ షర్మిల.. ఏబీ తండాలోని కూలీలతో మాట్లాడారు. అనంతరం పంటలు దిగుబడి, మద్దతు ధర ఎలా ఉందంటూ అడిగి తెలుసుకున్నారు. తొమ్మిదేళ్లుగా కేసీఆర్ తెలంగాణ ప్రజలను మాటలతో మోసం చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. డబుల్ బెడ్ రూం అని చెప్పి రాష్ట్రంలో పేదలను మోసం చేశారన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్య అనేది కూడా మోసమేనన్న షర్మిల... రాష్ట్రంలో సర్కార్ బడులు బంద్ పెట్టే



## నాందేడ్‌లో 5న బిఆర్ఎస్ సభ

- భారీగా ఏర్పాట్లు చేస్తున్న పార్టీ నేతలు
- స్వయంగా పర్యవేక్షిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు

**నాందేడ్,ఫిబ్రవరి3(ప్రజామంటలు):** మహారాష్ట్రలోని నాందేడ్‌లో ఈ నెల 5వ తేదీ ఆదివారం నాడు నిర్వహించే బిఆర్ఎస్ బహిరంగ సభకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పాల్గొననున్న సభకు భారీ ఏర్పాట్లు చేశారు. సంబంధిత ఏర్పాట్లను



## ప్రజానాడి




## దేశంలో హైస్పీడ్ రైళ్లకు ప్రణాళిక

- ముంబయి-అహ్మదాబాద్ మధ్య తొలిదశ
- జపాన్ సంకాకేతిక సహకారంతో ముందుకు
- తెలంగాణకు పెరిగిన కేటాయింపులు
- కేంద్రరైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3 (ప్రజామంటలు):** దేశంలో రైల్వే సౌకర్యాలను మెరుగుపరిచేందుకు మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రధాన నగరాల మధ్య వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు నడిపిస్తుండగా.. వీటితో పాటు హైస్పీడ్ రైళ్లు నడిపించేందుకు ప్రణాళికలు చేస్తున్నారు. దేశంలో ముంబయి-అహ్మదాబాద్ మధ్య హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు మంజూరైందని కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ అన్నారు. జపాన్ ప్రభుత్వ ఆర్థిక, సాంకేతిక సహకారంతో ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు వెల్లడించారు. చైనా సహా కొన్ని దేశాల్లో హైస్పీడ్ రైల్ వ్యవస్థ ఉందన్న ఆయన.. మన దేశంలో మరో 7 మార్గాల్లో హైస్పీడ్ రైల్ ప్రాజెక్టు ప్రతిపాదనలున్నాయని చెప్పారు. వాటికి సంబంధించి సర్వే, డీపీఆర్ పనులు జరుగుతున్నాయన్నారు. అందులో ముంబై- పూణెళి- హైదరాబాద్ మార్గం కూడా ఉందని వివరించారు. మిగతావి



# దేశంలో హైస్పీడ్ రైళ్లకు ప్రణాళిక

**మొదటి పేజీ తరువాయి..**
ఢిల్లీ-వారణాశి, ఢిల్లీ-అహ్మదాబాద్, ఢిల్లీ-అమృత్‌సర్, ముంబై-నాగ్‌పూర్, చెన్నై-బెంగళూరు-మైసూరు, వారణాశి-హౌరా మార్గాలుగా ఉన్నాయి.అత్యధిక ఖర్చుతో కూడుకున్న ప్రాజెక్టులైనందున డీపీఆర్, టెక్నో-ఎకనమిక్ ఫీజిబిలిటీ, వనరుల లభ్యత, ఆర్థిక పరమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని మంజూరు చేస్తున్నాం. శాస్త్రీయ పద్ధతిలో రైల్వే టైమ్ టేబుల్ రేషనలైజేషన్ చేస్తున్నాం. తద్వారా సమయానికి రైళ్లు నడవడంతో పాటు సేఫ్టీ కూడా మెరుగుపడుతుందన్నారు. మరోవైపు.. బుల్లెట్ రైలును కూడా అందుబాటులోకి తీసుకువచ్చేలా కేంద్ర చర్యలు చేపడుతోంది. ఈ రైలు ప్రాజెక్ట్ సిద్ధం కావడానికి 3 సంవత్సరాల కంటే ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉంది. ఈ విషయమై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. 2026 ఆగస్టు నెల నుండి దేశంలోని మొట్టమొదటి బుల్లెట్ రైలు ట్రాక్‌పై పరుగెత్తడం ప్రారంభం అవుతుందని, ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ప్రాజెక్టును నిరంతరం పర్యవేక్షిస్తున్నారని అన్నారు. 2026 ఆగస్టు నుంచి బుల్లెట్ రైలు నడుస్తుందని రైల్వే మంత్రి వెల్లడించారు. రైల్వే బ్జడెట్‌లో తెలంగాణకు రూ.4,480 కోట్లు కేటాయించి నందుకు..కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రధాని మోడీకి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సారి వందేభారత్ కు ప్రాధాన్యత ఇస్తామని.. కొత్త లైన్ల పైనా దృష్టి పెడతామని ప్రకటించారు. వందే భారత్ తరహాలోనే వందే మెట్రోలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. నగరాలకు ఆనుకొని ఉన్న ప్రాంతాల ప్రజల సౌలభ్యం కోసం వందే మెట్రోను తీసుకొస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే చాలా చోట్ల అండర్ పాస్ లు, రైల్వే బ్రిడ్జిల నిర్మాణం జరుగుతోందన్నారు. వందే భారత్‌కు భిన్నంగా వందే మెట్రో ఉండబోతోందని రైల్వే మంత్రి ప్రకటించారు. 2017లోనే మోడీ వందే భారత్ గురించి ప్రస్తావించారని, పలు అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాతే వందే భారత్ రైళ్ల తయారీ ప్రారంభమైందని అన్నారు. రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు రోజువారి సరుకులు కూడా అందుబాటులో ఉంచేలా



ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తెలంగాణలో 59 స్టేషన్లను వర్కల్డ్ క్లాస్ స్టేషన్లుగా అభివృద్ధి చేస్తామని మంత్రి చెప్పారు. త్వరలో కొన్ని కొత్త ప్రాజెక్టులకు అనుమతిస్తామన్న ఆయన.. స్పీడ్ రైళ్లపై అధ్యాయనం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో ఎంఎంటీఎస్‌కు రూ.600 కోట్లు కేటాయించామని, అయితే ఎంఎంటీఎస్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించట్లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్రం చేయాల్సింది చేస్తుందని.. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకు రావాలని సూచించారు.

# నాందేడ్‌లో 5న బిఆర్ఎస్ సభ

**మొదటి పేజీ తరువాయి..**
అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యేలు జోగు రామన్న ,విఠల్ రెడ్డి టీఎస్ఐఐసీ చైర్మన్ బాలమల్లు, తదితరులతో కలిసి శుక్రవారం ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభాస్థలికి చేరుకుని నిర్వాహకులతో మాట్లాడారు. సభ వేదిక, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు. నాందేడ్ జిల్లాతో పాటు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలు, తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు సభకు హాజరుకానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని.. అందరూ సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయాలని సూచనలిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ... టీఆర్ఎస్.. బీఆర్ఎస్‌గా రూపాంతరం చెందిన తర్వాత పొరుగు రాష్ట్రంలో నిర్వహించనున్న తొలిసభను విజయవంతం చేసేందుకు సంబంధించిన ఏర్పాట్లను పటిష్టంగా చేస్తున్నామన్నారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. టీఆర్ఎస్.. బీఆర్ఎస్‌గా మారిన తర్వాత నిర్మల్ జిల్లా సరిహద్దు ప్రాంతం నాందేడ్‌లో సభ నిర్వహించడం సంతోషంగా ఉందని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. నాందేడ్ సభలో పలువురు జాతీయ పార్టీల నాయకులు పాల్గొంటారని వెల్లడించారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్‌కు అనూహ్య స్పందన వస్తోందని, నాందేడ్ జిల్లాలో అనేక గ్రామాల్లో పర్యటించిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మహారాష్ట్రలో అమలు చేస్తే బాగుంటుందని ప్రజలు వ్యాఖ్యనిస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ విస్తరణపై కూడా ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు.

# బిబిసి డాక్యుమెంటరీ నిషేధంపై విచారణ

**మొదటి పేజీ తరువాయి..**
బీబీసీ డాక్యుమెంటరీని నిషేధిస్తూ కేంద్రం కొన్ని రోజుల క్రితం నిర్ణయం తీసుకుంది. అయితే ప్రముఖ జర్నలిస్ట్ ఎన్ రామ్, కార్యకర్త లాయర్ ప్రశాంత్ భూషణ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా వేర్వేరుగా పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీం నోటీసులు జారీ చేసింది. బీబీసీ డాక్యుమెంటరీని సెన్సారింగ్ చేయకుండా కేంద్ర ప్రభుత్వాన్ని నిలువరించాలంటూ ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. కేసు తదుపరి విచారణను వచ్చే ఏప్రిల్‌లో చేపట్టనున్నట్లు న్యాయస్థానం తెలిపింది. కాగా, గుజరాత్‌లోని గోద్రాలో 2002లో అల్లర్లు చోటుచేసు కున్నాయి. ఈ ఘటన అప్పట్లో రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. దీనిపై బీబీసీ తాజాగా ఒక డాక్యుమెంటరీని రూపొందించింది. అయితే, ఆ డాక్యుమెంటరీలో అప్పుడు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్రధాని మోదీకి, గుజరాత్ హోంమంత్రిగా ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు సంబంధించి కొన్ని అభ్యంతరకర విషయాలు ఉన్నాయని, వాటిని తొలగించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం డాక్యుమెంటరీని సెన్సార్ చేయకుండా అడ్డుకోవాలంటూ బీబీసీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. దాంతో కోర్టు కేంద్రానికి తాజా ఆదేశాలు జారీచేసింది.

# సుప్రీంకోర్టుకు మరో ఐదుగురు జడ్జీలు

**మొదటి పేజీ తరువాయి..**
ఇవ్వనున్నట్టు భారత అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి శుక్రవారంనాడు అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. పెండింగ్‌లో ఉన్న కొలీజియం సిఫార్సుల తాజా పరిస్థితిపై సుప్రీంకోర్టు ధర్మాసనం అడిగిన ప్రశ్నకు ఏజీ సమాధానమిస్తూ,



జడ్జీల నియామకాలను ఆదివారంనాడు జారీ చేయనున్నట్టు కోర్టుకు తెలిపారు. న్యాయ నియామకాలపై కేంద్ర ఎలాంటి టైమ్-లైన్ పాటించడం లేదంటూ బెంగళూరు అడ్వకేట్స్ అసోసియేషన్ వేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌పై జస్టిస్ ఎస్.కె.కౌల్, జస్టిస్ ఏఎస్ ఓకలతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. డిసెంబర్‌లో 5 పేర్లు ప్రతిపాదించాం. ఇప్పుడు మనం ఫిబ్రవరిలో ఉన్నాంఅని విచారణకు హాజరైన ఏజీని ఉద్దేశించి జస్టిస్ కౌల్ అన్నారు. ఆ పేర్లను క్లియర్ చేయాల్సి ఉంటుందని న్యాయమూర్తి అన్నారు. ఎప్పుడు వారెంట్లు ఇష్యూ చేస్తారని ప్రశ్నించారు. దీనిపై ఏజీ సమాధానమిస్తూ, ఆదివారంనాడు జారీ చేస్తారని తెలుస్తోందని, ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద ఇవి ఉన్నాయని, శుక్రవారం సాయంత్రానికి క్లియెరెన్స్ ఇచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని అన్నారు.
దీనిపై జస్టిల్ కౌల్ స్పందిస్తూ, సుప్రీంకోర్టు సిఫార్సు చేసిన ఐదుగురు పేర్లు పరిశీలనలో ఉన్నాయని అటార్జీ జనరల్ కోర్టుకు వివరించినందున గరిష్టంగా ఐదు రోజుల్లోగా నియామకాలు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఉత్తర్వుల్లో ఎన్ని రోజులనే దానిని రికార్డు చేయవద్దని, ఆదివారంనాటికి వారెంట్లు జారీ అవుతాయని అన్నారు. ఇది చాలా సీరియస్ అంశమని, నియామకాల్లో జరుగుతున్న తీవ్ర జాప్యాల కారణంగా ధర్మాసనం ఇబ్బందికరమైన నిర్ణయం తీసుకునే పరిస్థితి కల్పించవద్దని ఆయన జస్టిల్ కౌల్ స్పష్టం చేశారు. కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 13వ తేదీకి వాయిదా వేశారు.

# చర్చించాల్సిందే...

**మొదటి పేజీ తరువాయి..**
ప్రయత్నం చేసినా సాధ్యంకాలేదు. దాంతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు, రాజ్యసభ మధ్యాహ్నం 2.30 గంటల వరకు వాయిదాపడ్డాయి. తర్వాత రెండు సభలు ప్రారంభమైనప్పటికీ పరిస్థితిలో మార్పు కానరాలేదు. దాంతో ఉభయసభలను ఈ నెల 6వ తేదీ సోమవారానికి వాయిదా వేశారు.



అదానీ గ్రూప్ మోసంపై చర్చ జరపాలన్న ప్రతిపక్షాల ఆందోళనలతో పార్లమెంట్ ఉభయ సభలు శుక్రవారం కూడా వాయిదాపడ్డాయి. సంయుక్త పార్లమెంటరీ కమిటీ లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో విచారణ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. వారి అభ్యర్థనలను లోక్‌సభ స్పీకర్ నిరాకరించారు. సభ్యులు నిరాధారమైన ఆరోపణలు చేయకూడదంటూ ప్రతిపక్షాల వాయిదా తీర్మానాలను తోసిపుచ్చారు. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌కర్ కూడా వాయిదా తీర్మానాలను తోసిపుచ్చడంతో ప్రతిపక్ష నేతలు నినాదాలు చేశారు. ఈ గందరగోళ పరిస్థితుల మధ్య రాజ్యసభ మధ్యాహ్నం 2.30 గంటల వరకు, లోక్‌సభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే చాంబర్‌లో 16 ప్రతిపక్ష పార్టీలు శుక్రవారం కూడా సమావేశమయ్యాయి. పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాన్ని చర్చించాయి. అదానీ కుంభకోణంపై అమెరికా పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికపై దర్యాప్తు చేపట్టాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

# దేశానికి ఆదర్శం తెలంగాణ

**మొదటి పేజీ తరువాయి..**
దేశం నివ్వరబోయే అద్భుతాలను తెలంగాణ ఆవిష్కరిస్తోందని తమిళిసై అన్నారు. అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ ఎదిగిం దన్నారు. వ్యవసాయరంగంలో గొప్ప స్థిరీకరణను



తెలంగాణ సాధించింది. భారీ, మధ్య, చిన్న తరహా ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేసింది. 73 లక్షల 33 వేల ఎకరాలకు సాగునీటి సౌకర్యం కలిగింది.
రైతుబంధు పథకం ప్రపంచవ్యాప్త ప్రశంసలు పొందుతోంది. పంటపెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. 65 లక్షల మంది రైతులకు 65 వేల కోట్ల పంట పెట్టుబడి సాయం. రైతుబీమా పథకం ద్వారా రూ.5 లక్షలు అందిస్తున్నాం. రైతులు పండించిన ప్రతిగింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధిపై దేశవ్యాప్త చర్చ జరుగుతోంది. 2020-21 నాటికి 2,126 యూనిట్లకు తలసరి విద్యుత్ వినియోగం పెరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సాధిస్తున్న సమ్మిళిత సమగ్రాభివృద్ధి యావత్ దేశానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నదని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ప్రతి రంగంలోనూ దేశం ఆశ్చర్యపోయే విధంగా అద్భుతమైన ప్రగతిని ఆవిష్కరిస్తూ పురోగమిస్తున్నదని చెప్పారు. ప్రజల ఆశీస్సులు, సీఎం కేసీఆర్ పరిపాలనా దక్షత వల్ల తెలంగాణ అపూర్వ విజయాలు సాధించిందన్నారు. ఒకప్పుడు కరెంటు కోతలతో అంధకారంలో కొట్టుమిట్టాడిన తెలంగాణ.. ప్రభుత్వ అవిరళ కృషితో నేడు 24 గంటల విద్యుత్ సరఫరాతో వెలుగు జిలుగుల రాష్ట్రంగా విరాజిల్లుతున్నదని
చెప్పారు. వ్యవసాయం కుదేలై విలవిలలాడిన నేల.. నేడు దేశానికే అన్నం పెట్టే ధాన్యాగారంగా అవతరించిందని పేర్కొన్నారు. తాగునీటి కోసం తల్లడిల్లిన పరిస్థితుల నుంచి పూర్తిగా బయటపడి, 100 శాతం గ్రామాల్లో ఇంటింటికీ ఉచితంగా స్వచ్ఛమైన, సురక్షితమైన జలాలను సరఫరా చేస్తున్నది వెల్లడించారు. ఒకనాడు పాడుబడినట్టున్న తెలంగాణ గ్రామాల రూపురేఖలు మారి, నేడు అత్యున్నత జీవన ప్రమాణాలతో ఆదర్శవంతంగా తయారయ్యాయని తెలిపారు. పెట్టుబడులకు స్వర్గధామంగా, ప్రపంచ స్థాయి సంస్థలకు గమ్యస్థానంగా, ఐటీ రంగంలో మేటి రాష్ట్రంగా ప్రగతిపథంలో పరుగులు పెడుతున్నది. పర్యావరణ పరిరక్షణలోనూ, పచ్చదనం పెంపుదలలోనూ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నదని చెప్పారు. 2014-15లో రూ.62 వేల కోట్లుగా ఉన్న రాష్ట్ర ఆదయం.. ప్రభుత్వ కృషివల్ల 2021 నాటికి రూ.1 లక్షా 84 వేల కోట్లకు పెరిగిందన్నారు. రాష్ట్రం సిద్ధించేనాటికి రూ.లక్షా 24 వేలుగా ఉన్న తలసరి ఆదాయం.. 2022-23 నాటికి రూ.3.17 లక్షలకు చేరిందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లోనూ అభివృద్ధి రెట్టింపుస్థాయిలో జరిగిందన్నారు. అన్నిరంగాల్లో పెట్టుబడి వ్యయాన్ని అధికంగా చేస్తూ అనూహ్యమైన ప్రగతిని సాధించిన ప్రభుత్వాన్ని అభినందించారు. తెలంగాణ అసెంబ్లీ డ్జెట్ సమావేశాలు ప్రారంభంలో ..ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో డొల్లతనం

**మొదటి పేజీ తరువాయి..**
ఇల్లు కట్టుకోవడానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం చేస్తామన్న హామీ ఏమైందంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. గత బడ్జెట్‌లో ప్రకటించిన ఈ పథకానికి ఇంత వరకు మార్గదర్శకాలు లేవని.. పథకం ప్రారంభించింది లేదన్నారు. నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3016 నిరుద్యోగ భృతి ఏమైందంటూ నిలదీశారు. రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ వద్ద సుమారు 26 లక్షల మంది నిరుద్యోగుల నమోదు జాబితా ఉందని.. వాళ్లలో ఎవరికీ ఒక్క రూపాయి భృతి ఇచ్చింది లేదన్నారు. పేద విద్యార్థుల కోసం కాంగ్రెస్ హాయంలో తెచ్చిన ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకాన్ని అటకెక్కించారన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ ఇస్తామన్న హామీ ఒక బూటకమని.. పంట చేతికి వచ్చే సమయంలో విద్యుత్ కోతలతో రైతులు రోడ్డెక్కుతున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తెలంగాణలో మళ్లీ సబ్ స్టేషన్ల ముందు ధర్నాల దృశ్యాలు కనిపిస్తున్నాయన్నారు. నష్టాల భర్తీ పేరుతో గృహ వినియోగదారులపై ఏసీడీ పేరుతో అదనపు ఛార్జీల భారం మోపుతున్నారని మండిపడ్డారు. 'వైద్యం విషయంలో మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? కొత్త వాటి సంగతి దేవుడెరుగు... ఉన్న ఆస్పత్రులు నిర్వహణకే నిధులు లేని పరిస్థితి. ప్రజలకు మీరిచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఇది మీకు చివరి ఛాన్స్. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే వచ్చే ఎన్నికల్లో మీకు ఓట్లు అడిగే హక్కు లేదు.' అంటూ రేవంత్ రెడ్డి కేసీఆర్‌కు బహిరంగ లేఖ రాశారు.

# మరోమారు ఈ ఎన్నికల్లో మోసపోవద్దు...

**మొదటి పేజీ తరువాయి..**
పరిస్థితిలో ఉన్నాయని చెప్పారు. మూడు ఎకరాల భూమి మోసం, పోడు పట్టాలు అని మోస అంటూ ధ్వజమెత్తారు. రుణమాఫీ చేస్తామని రైతులను మోసం చేస్తున్నారని, 8 వేల మంది రైతులు



ఆత్మహత్యలు చేసుకున్న ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ 8 ఏళ్లలో ఉద్యోగాలు లేక వందల మంది విద్యార్థులు ఆత్మహత్యలు [illegible]న్నారని చెప్పారు. బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబానికి అయిందంటూ మండిపడ్డారు. ఒకప్పుడు స్కూటర్ లో తిరిగే కేసీఆర్.. ఇప్పుడు విమానాల్లో తిరుగుతున్నారని, ప్రజల సమస్యల కోసం మాత్రం కేసీఆర్ బయటకు రాదని విమర్శించారు. కేవలం ఓట్ల కోసం మాత్రమే బయటకు వస్తాడన్న షర్మిల.. . ఎన్నికలయ్యాక మళ్ళీ తిరిగి కూడా చూడదని
ఆరోపించారు.
'ఈ సారి ఎన్నికలు ఉన్నాయి.. కేసీఆర్ మళ్ళీ వస్తాడు.. ఆకాశంలో చందమామ అంటాడు' అని షర్మిల సెటైరికల్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ సర్కార్ కూలిపోవాలని, కేసీఆర్ ఫామ్ హౌజ్ కే పరిమితం కావాలని ఆకాంక్షించారు. ప్రజల కష్టాలు చూస్తూ 3500కి.మి. పాదయాత్ర చేశానన్న ఆమె... వైఎస్సార్ పాలనను మళ్లీ ప్రతి గడపకు చేరుస్తమని హామీ ఇచ్చారు. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని, ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా ఇల్లు మహిళ పేరు మీద కట్టిస్త మని చెప్పారు. వైఎస్సార్ ప్రతీ పథకానికి జీవం పోస్తామన్న షర్మిల.. మొదటి సంతకం ఉద్యోగాల మంజూరు మీదనే పెడతా నని ప్రామిస్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయి పెన్షన్ లు అందజేస్తామని స్పష్టం చేశారు.



జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా నియమితులైన శ్రీమతి యాష్మిన్ బాషాను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కతో స్వాగతం పలికిన మాజీ జెడ్పీ చైర్ పర్సన్,బిజెపి రాష్ట్ర నాయకురాలు తుల ఉమ

# గవర్నర్ ప్రసంగంలో గొప్పలు తప్ప..ఏమీ లేదు

**మొదటి పేజీ తరువాయి..**
ఆరు గంటల కరెంట్ కూడా రావట్లేదని రైతులు సబ్ స్టేషన్లో వద్ద ఆందోళన చేస్తున్నారని చెప్పారు. గవర్నర్ ప్రసంగంలో అనేక అబద్దాలు ఉన్నాయని మీడియా పాయింట్ వద్ద ఆమాట్లాడుతూ ఈటెల మండిపడ్డారు. ధరణి గురించి ఎందుకు ప్రస్తావించలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రసంగంలో ధరణి ప్రస్తావన లేదన్న ఈటల.. ప్రభుత్వం ఇచ్చిన ప్రతిని మాత్రమే గవర్నర్ చదివారని ఆక్షేపించారు. ధరణితో అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నా.. ఆ విషయంపై నోరు మెదపలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిధులతో మాత్రమే అర్బన్ ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించారని చెప్పారు. గజ్వేల్ సిద్ధిపేట తప్ప ఎక్కడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించలేదని మండిపడ్డారు. ధరణీ, డబుల్ బెడ్ ఇళ్లు రాకపోవడంతో చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్న ఈటల.. గొప్పలు చెప్పుకోడానికి మాత్రమే ఈ ప్రసంగం పనికి వస్తుందని తీవ్ర విమర్శలు చేశారు.కాగా.. తెలంగాణ రాష్ట్రం దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా ఉభయ సభలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామంగా విలసిల్లుతోందన్న గవర్నర్.. సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. రైతుబంధు పథకం ప్రపంచవ్యాప్త ప్రశంసలు పొందిందన్నారు. కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి, దేశంలో ఎక్కడా లేని విధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నిర్మిస్తున్నారని వివరించారు.

# రెండేళ్ల తరవాత అసెంబ్లీకి గవర్నర్ రాక

**మొదటి పేజీ తరువాయి..**
కూడా గవర్నర్ స్పీచ్ లేకుండానే సమావేశాలు నిర్వహించాలనుకున్నా చివరకు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. నాటకీయ పరిణామాల మధ్య గవర్నర్ ప్రసంగానికి ఓకే చెప్పింది. బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి వచ్చిన గవర్నర్ తమిళిసైకు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి కేసీఆర్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్వాగతం పలికారు. శాసనసభ, మండలి సభ్యులకు చిరునవ్వుతో అభివాదం చేస్తూ గవర్నర్ ముందుకు కదిలారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమెను అనుసరించారు. ఇటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా తమకు కేటాయించిన సీట్లలో నుంచి లేచి గవర్నర్ కు, ముఖ్యమంత్రికి అభివాదం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ పోచారం.. గవర్నర్ ను పోడియం వద్దకు తీసుకెళ్లారు. అందరూ జాతీయగీతం పాడారు. ఆ తర్వాత గవర్నర్ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. 'జై తెలంగాణ' నినాదంతో గవర్నర్ స్పీచ్ ముగించారు. ప్రసంగం పూర్తయిన తర్వాత సభ నుంచి వెళ్తున్న సమయంలో మండలి చైర్మన్, స్పీకర్, సీఎం కేసీఆర్, మంత్రి వేముల తమిళిసై వెంట నడిచారు.

# యాదాద్రిని దర్శించుకున్న గవర్నర్ తమిళసై

**యాదాద్రి,ఫిబ్రవరి3:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ దర్శించుకున్నారు. ఉదయం కొండపైకి చేరుకున్న



గవర్నర్‌కు కలెక్టర్ పమేలా సత్పతి, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయం వద్ద ఆమెకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నేరుగా స్వయంభు ఆలయంలోకి వెళ్లిన గవర్నర్.. లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పండితులు గవర్నర్‌కు ఆశీర్వచనం చేశారు. అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు.

# సినీ ప్రపంచంలో ఒక దిగ్గజం విశ్వనాథ్

## సంతపం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేసిన మోడీ

## సంతాపం తెలిపిన గవర్నర్ తమిళసై

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి3:** దర్శకుడు కె. విశ్వనాథ్ మృతిపట్ల ప్రధానమంత్రి నరేంద్రమోడీ విచారం వ్యక్తం చేశారు. 'కె. విశ్వనాథ్ సినీ ప్రపంచంలో ఒక దిగ్గజం, సృజనాత్మక దర్శకుడిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా సినీలోకలంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్నారు. వివిధ ఇతివృత్తాలతో తీసిన ఆయన సినిమాలు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరించాయి' అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. కళాతపస్వి కే. విశ్వనాథ్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. భారతీయ సినిమా ఒక జీనియస్‌ను కోల్పోయిందని చెప్పారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన శంకరాభరణం, స్వాతిముత్యం, సాగర సంగమం వంటి క్లాసిక్ చిత్రాలు రానున్న తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. దర్శక రుషి కళ చిరస్థాయిగా నిలిచిపోతుందున్నారు. ఈమేరకు గవర్నర్ తమిళిసై ట్వీట్ చేశారు.
సంగీత, సాహిత్యాలను ప్రధాన ఇతివృత్తంగా మానవ సబంధాల నడుమ నిత్యం తలెత్తే వైరుధ్యాలను అత్యంత సృజనాత్మకంగా, సున్నితంగా, దృశ్యమానం చేసిన గొప్ప భారతీయ దర్శకుడు కె. విశ్వనాథ్ అని అన్నారు. దాదాసాహెబ్ ఫాల్కే, రఘుపతి వెంకయ్య వంటి అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులు ఆయన దర్శక ప్రతిభకు కలికితురాయిగా నిలిచాయని చెప్పారు.

# సంకల్ప విగ్నేశ్వర ఆలయ వార్షికోత్సవ వేడుకలు

**కోరుట్ల ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** పట్టణంలోని బస్టాండ్కు సమీపంలో ఉన్న సంకల్ప విగ్నేశ్వర ఆలయంలో అంగరంగ వైభవముగా 19వ వార్షికోత్సవ వేడుకలు



నిర్వహించారు ఉదయము ఆరు గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు దేశ్ముఖ పనింద్ర శర్మ వైదిక నిర్వాహణలో పుణ్యాహవాచనము గణపతి గౌరీ పూజ కలశ స్థాపన ఆ తర్వాత మూలవిరాటుకు ఫలా పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కొత్త సురేష్ గుప్తా కొత్త శంకరయ్య కోటగిరి చంద్రపాలు, చింత వెంకట రాములు,పల్లెర్ల మహేందర్, రవి, రాజగంగారాం,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు సమన్వయ సమితిమండల కో ఆర్డినేటర్గా పెనుకుల తిరుపతి

**చిగురుమామిడి ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** రైతు సమన్వయ సమితి చిగురుమామిడి మండల కోఆర్డినేటర్ గా చిగురుమామిడి మండల కేంద్రంకు చెందిన పెనుకుల తిరుపతి శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. తన ఎన్నికకు





సహకరించిన మంత్రి గంగుల కమలాకర్ కు, స్థానిక ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ కు, ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి గీకురు రవీందర్ కు అయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రంజిత్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సభ్యులు సాంబార్ కొమురయ్య బి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు మండల ఆర్గనైజర్ సెక్రటరీ ముక్కెర సదానందం ముసుకుల కిష్టారెడ్డి రెంటాల ఉమామహేశ్వర్ రెడ్డి కాశ వేణి రాజు నరసింహ చారి ఏఈఓ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.


## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన యూత్ నాయకులు

**ఎల్కాతుర్తి ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** వొడితల యువసేన అధ్యక్షుడు చిట్టి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బి.ఆర్.ఎస్. పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఇంద్రనిల్ బాబు



గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు మనవడు, స్థానిక ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ తనయుడు యువనాయకులు ఇంద్రనిల్ బాబు జన్మదిన వేడుకలు సామాజిక సేవ కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోడిశాల వినయ్ గౌడ్,మహిపాల్ రెడ్డి, శ్రవణ్,స్వామి,రమేశ్ యాదవ్ పవన్,అర్జున్,సునీల్, రవిప్రసాద్, గణేష్,నవీన్,సాయి కృష్ణ,వంశీ రెడ్డి,అనిల్,శివ తదితరులు బిఆర్ఎస్వై నాయకులు, బిఆర్ఎస్వి నాయకులు, సోషల్ మీడియా నాయకులు యువత పెద్ద మొత్తంలో పాల్గొనీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**హుస్నాబాద్ ఏసోపి ఆఫీస్ నిర్మాణానికి పోలీస్ డిపార్ట్మెంట్ నుండి 2 కోట్ల 84 లక్షల రూపాయల నిధులు మంజూరు అయినట్టు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తెలిపారు.**



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Police Department – Construction of new SDPO/ACP, Circle of Office and Police Stations Buildings at Siddipet Police Commissionerate - Administrative Sanction – Accorded -Orders – Issued

HOME (BUDGET) DEPARTMENT

G.O.Rt.No.227 — Dated 02.02.2023

Read:-

From the Director General of Police, TS, Hyderabad, Lr.Rc.No.186/ K1/ W2/2022-1, dated 12.05.2022.

***

ORDER:

In the circumstances reported by the Director General of Police, Telangana, Hyderabad in the reference read above, Government hereby accord Administrative Sanction to take up the following Construction of new SDPO/ACP, Circle Office and Police Stations Buildings at Siddipet Police Commissionerate for an amount of Rs. 27.87 crore in the Financial Year 2022-23 under the Head of Account 4055 Capital Outlay on M.H. 207 Police H.O.D. Director General & Inspector General S.H. (17),530 Major works and 531 other expenditure:

| Sl.No. | Name of Work | Amount in crore |
|---|---|---|
| 1 | Construction of ACP office at Husnabad of Siddipet | 2.84 |
| 2 | Construction of ACP Gajwel & Command Control Room Siddipet | 2.84 |
| 3 | Construction of Gowaram Circle office of Siddipet | 1.73 |
| 4 | Construction of Mulugu Police Station of Siddipet | 3.86 |
| 5 | Construction of Gowaram Police Station of Siddipet | 3.86 |
| 6 | Construction of Kukunoorpally Police Station of Siddipet | 3.86 |
| 7 | Construction of II Town Police Station Siddipet | 8.88 |
| 8 | Construction of III Town Police Station Siddipet | |
| | Total | 27.87 |

2. The Director General of Police, Telangana, Hyderabad shall take further necessary action in the matter, duly following the codal formalities.

3. This orders issues with the concurrence of Finance (EBS.VI) Department, vide their U.O.No.1544210/172/A1/EBS-VI/2022, dated 02.07.2022.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

# కన్నుల పండువగా సీతారామ కల్యాణం

**భక్త జన శోభితం కళ్యాణ మంటపం**

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

**9440595494**

ప్రాచీన పుణ్యక్షేత్రమైన ధర్మపురి పట్టణంలో శుక్రవారం సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు వైభవోపేతంగా, కన్నుల



పండువగా జరిగాయి. ధర్మపురి క్షేత్రంలో బ్రాహ్మణ సంఘ భవన సముదాయ ఆవరణలో తాడూరి వంశజులు స్వర్గీయ తాడూరి సీతారామ శర్మ, నర్సమ్మల అభీష్ట ఆకాంక్షలకు అనుగుణంగా వారి కుటుంబ సభ్యులు కొరిడె శంకరశర్మ రమాదేవి, నట రాజు శ్వేత ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలలో గురువారం ముందుగా విధివిధాన వేదోక్త సాంప్రదాయ పూజలొన రించారు. కొరిడే శంకర శర్మ గృహం నుండి పురవీధుల గుండా అమ్మవారిని ఊరేగింపుతో ఆలయానికి కొనితెచ్చారు. సీతమ్మ వారిని పెండ్లి కూతురును గావించి, వివాహ కట్నాలుగా నూతన వస్త్రాలను సమర్పించారు. శుక్రవారం ఉదయం కల్యాణ మూర్తులను శంకర శర్మ గృహం నుండి బ్రాహ్మణ సంఘం భవనం కు ఊరేగింపుతో తీసుకెళ్ళి కళ్యాణ క్రతువులు జరిపించారు. యాజ్ఞికులు మధు రామశర్మ, తాడూరి బలరామ శర్మ, నంబి నరసింహ మూర్తి, అరుణ్ ఆధ్వర్యంలో, బొజ్జా రమేశ్ శర్మ, కొరిడే నరహరి శర్మ, గుండి రామనాథ శర్మ సహకారంతో కళ్యాణోత్సవం సందర్భంగా స్వస్తి పుణ్యాహ వాచనం, వామ దేవ శతానంద రుత్విగ్వరణం, కళ్యాణార్థం వివాహ వేదిక ప్రవేశం, శ్రీరామచంద్ర వరునికై కన్యాన్వేషణ, సీతారామ వంశావళి ప్రవరలు, మధుపర్క ప్రాశనం, సుముహూర్త, మంగళ సూత్ర ధారణం, అక్షతారోపణం, మంగలాష్టకాలు, వివాహానంతర నైవేద్యం, మహామంత్ర పుష్పం,



దేవతాశీర్వచనం తదితర ప్రత్యేక కార్యక్ర మాలను నిర్వహించారు. సర్వాలంకార శోభితులై, పుష్ప మాలాలం కృతులైన శ్రీరామచంద్రునికి, పర మపావనియైన లోకమాత సీతాదేవికి లోకకల్యా ణార్థం పునర్వసు నక్షత్ర యుక్త కర్కాటక లగ్న పుష్క రాంశ అభిజిత్ శుభ ముహూర్తంలో ఉదయం 11.00గంటల నుండి జరిపించిన కళ్యాణ మహోత్సవానికి వందలాది మంది భక్తులు హాజరై కన్నులారా గాంచి తరించారు. అరటి, మామిడి తోరణాలు, సుగంధ ద్రవ్యాల మేలు కలయికలతో కళ్యాణ కళ ఉట్టిపడిన కల్యాణ వేదికలో వేదవిదులు పెండ్యాల శంకర శర్మ, బాలకృష్ణ శర్మ, రవి శర్మ, కొరిడె విశ్వనాథ శర్మ, సత్య నారాయణ శర్మ కశోజ్జల రాజేశ్వర శర్మ, ఇందారపు లక్ష్మీ కాంత శర్మ, బుగ్గారపు నరహరి శర్మ, కొరిడె శంకర శర్మ, పాత బాల చంద్ర శర్మ, రావుల పెల్లి దత్తాత్రి శర్మ, మధు శంకర శర్మ, గుడ్ల ఆదిత్య శర్మ, పానుగంటి నర్సయ్య శర్మ తదితరులు వేదోక్త సాంప్రదాయరీతిలో కళ్యాణోత్సవాన్ని జరిపించారు.

# నామినేటెడ్ రేసులో మోటె చిరంజీవి

**హుజూరాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** నామినేటెడ్ రేసులో విద్యార్థి ఉద్యమకారుడు, బిసి బిడ్డ, కాకతీయ విశ్వవిద్యాలయం జేఏసీ కన్వీనర్ గా, టీజీవి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మోటె చిరంజీవి ఉన్నారు. కమలపూర్ మండలం లో సాధారణ మధ్యతరగతి రైతు కుటుంబంలో పుట్టినటువంటి చిరంజీవి 2001లో టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసినప్పటి నుండి, పార్టీలో సామాన్య కార్యకర్తగా, టిఆర్ఎస్ యువజన విభాగం గ్రామ గౌరవ సలహాదారుడిగా, గ్రామ అధ్యక్షుడిగా, పనిచేశారు. 2004 నుండి 2007 వరకు తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా, 2007 నుండి 2012 వరకు వరంగల్ అర్బన్ ప్రెసిడెంట్ గా పని చేశారు. 2012 నుండి ఇప్పటివరకు తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. అంతేకాకుండా తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా, తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 2004 నుండి ఇప్పటివరకు సాధారణ ఎన్నికల్లోను ఉప ఎన్నికల్లోను టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పలు బాధ్యతలు నిర్వహించారు. మొన్న జరిగిన నల్గొండ ఖమ్మం వరంగల్ పట్టబద్రుల ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపు కోసం, ఇటీవల జరిగిన హుజరాబాద్ ఉప ఎన్నిక సందర్భంగా గెల్లు శ్రీనివాస్ గెలుపు కోసం హుజురాబాద్ నియోజకవర్గం పని చేశారు. ఇవే కాకుండా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచన మేరకు అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గన్నారు. అంతేకాకుండా సామాజిక సేవా దృక్పథంతో మదర్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేసి ఎంతోమందికి తన యొక్క సేవలను అందిస్తున్నారు. కవిగా, రచయితగా, గాయకుడిగా కూడా రాణిస్తున్నారు. తాను స్వయంగా రచించి పాడిన కొన్ని పాటలు జనాధారణ కూడా పొందాయి. అంతేకాకుండా తాత్కాలిక వ్యాఖ్యాతగా ఆకాశవాణి వరంగల్ కేంద్రంలో పనిచేస్తూ, వరంగల్ రేడియో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కూడా పనిచేస్తున్నారు. ఉద్యమ సమయంలో తన ఆట పాటలతో, మాటలతో ఎందరినో తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యాలు చేశారు. అలా చేయడమే కాకుండా రోడ్డు రోకోలు, రాస్తారోకోలు, మిలియన్ మార్చ్, సాగర హారం వంటి కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా విద్యార్థులతో, కళాకారుల తో తన మదర్ ఫౌండేషన్ ద్వారా చేశారు. అంతేకాకుండా గత



కొన్ని సంవత్సరాల నుండి ప్రైవేట్ కళాశాల లో రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. అలాంటి సేవ తత్పరుడికి, నామినేటెడ్ పదవి ఇవ్వాలని మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ కవిత, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ సంతోష్ కుమార్ లకు నామినేటెడ్ పదవి కోసం బయోడేటాను పలు సార్లు నామినేటెడ్ పదవి కల్పిస్తారని ఆశాభావంతో ఉన్నారు.

# క్యాంపు రాజకీయాలలో పాలకులు

**ప్రజల సమస్యలు పట్టించుకోని మునిపల్ అధికారులు**

**ఫలితంగా అవస్థలు పడుతున్న ప్రజలు**

**జనగామ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** జనగామ పట్టణ అభివృద్ధి ఎదుగు బోదుగు లేకుండా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైపోయిందని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు. పాలకులు మాత్రం పరిపాలన గాలికి వదిలేసి క్యాంపు రాజకీయాలు చేస్తున్నారని అధికారులు ప్రజా సమస్యలు తమకేమీ పట్టణ వ్యవహారంగా ఉన్నారని దుయ్యబట్టారు. శు క్రవారం మార్నింగ్ వాగులో భాగంగా రెండో మూడో వార్డుల మధ్యన మోరిని శుభ్రం చేస్తూ కనిపించిన రిటైర్డ్ టీచర్ రాపాక లక్ష్మణ్ చూసి ఆశ్చర్యానికి గురి అయ్యారని తెలిపారు. లక్ష్మణ్ ని అడిగి వివరాలు తెలుసుకున్నాక వారి ఇంటి వెనుక వైపు సందులో మోరి నీళ్లు పోవడం లేదని, సంవత్సర కాలంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని మోరీలు ఓవర్ లోడ్ లారీల వల్ల పగిలిపోయినాయని, మోరి పైన ఉన్న కల్వర్టు కృంగి కూలిపోయిందని దీనివల్ల మురికి కాలువలో వస్తున్న నీరంతా రోడ్డుపైకి వచ్చి దుర్గంధం వస్తుందని దీని ఫలితంగా దోమలు ఈగలు విపరీతంగా ఇళ్లల్లోకి వచ్చి రోగాల బారిన పడుతున్నామని తెలిపారు. ఎన్నిసార్లు ఎవరికి చెప్పినా పట్టించుకోవడంలేదని నాకు వివరిస్తూ వాపోయారు. ఈ సందర్భంగా బూడిద గోపి మాట్లాడుతూ.... జనగామ పట్టణంలో అభివృద్ధి చెందిన ప్రాంతంగా 2వ 3వ వార్డులు కనబడుతున్నాయని, కూతవేటు దూరంలో కలెక్టర్ ఆఫీసు బస్టాం హైదరాబాద్ హనుమకొండ రోడ్ లో కనెక్టివిటీ ఉన్నప్పటికిని వార్డు లోపటికి పోయి చూస్తే అత్యంత దయనీయ దుస్థితి ఉండదని, వర్షాకాలం వస్తే డ్రైనేజీ పొంగి పొరలి చెరువు



కుంటలు తలపించే విధంగా ఉంటాయని తెలిపారు. తక్షణం మున్సిపాలిటీ కమిషనర్ ఈ వార్డులను సందర్శించి ఖరాబైన మోడీలను కృంగిపోయిన మోరిలను తొలగించి వాటి స్థానంలో నూతన డ్రైనేజీలు నిర్మించాలని ప్రజల అవస్థలు తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజల సమీకరించి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# కంటి వెలుగు పై తెలంగాణ సాంస్కృతిక సారథి విస్తృత ప్రచారం

**జనగామ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం



చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం జనగామ జిల్లాలో విస్తృత స్థాయిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. శుక్రవారం మాదారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నర్మదా మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం అర్హులకు అందే విధంగా పాటల రూపంలో ప్రతి పల్లెను తట్టి లేపుతున్న సాంస్కృతిక సారథి కళాకారులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు టీం లీడర్ గట్టగల్ల సంజీవ, జనగామ శంకర్, గడిపె బాలయ్య, కారుపోతుల సోమయ్య, ముక్కెర సంపత్, గద్దర్ సాంబయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్ (ఈ.వీ.ఎం) గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్

**జనగామ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్స్





ఈవీఎంలను భద్రపరిచిన గోదామును జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, జనగామ, స్టేషన్ ఘన్పూర్ ఈఆర్ఓస్ సిహెచ్ .మధుమోహన్, కృష్ణవేణి, ఎన్నికల పర్యవేక్షకులు పి. శ్రీనివాస్ తో కలిసి తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ఎన్నికల సంఘం, ప్రభుత్వ సూచనల మేరకు నెలవారి సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఈవీఎంలు భద్రపరచిన గోడౌన్ లో పోలీస్ భద్రత, సిసి కెమెరాలు, లైటింగ్, కావలసిన ఇతర రక్షణ సదుపాయాలు తదితర విషయాలను తనిఖీ చేసిన్నట్లు అన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయని ఆయన తెలిపారు.

## లైంగిక వ్యాధులపై శిక్షకులకు శిక్షణ కార్యక్రమం

**జనగామ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** నెహ్రూ యువ కేంద్ర వరంగల్ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో లైంగిక వ్యాధులపై శిక్షకులకు శిక్షణ కార్యక్రమం జనగామలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెహ్రూ



యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ హర్షవర్ధన్, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ స్టేట్ రిసోర్స్ పర్సన్ టిఎన్ స్వామి, జిల్లా టీబి కంట్రోల్ కోఆర్డినేటర్ మధుశ్రీ టీబి బాలల సంక్షేమ సమితి సభ్యులు కె. అంబేద్కర్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిస్టిక్ ప్రాజెక్టు మేనేజర్ సత్యకుమార్ సోషల్ యాక్టివిస్టు సాదిక్ ఆలి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రీతి దయాల్, ప్రజా గాయకులు జి కృష్ణ, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, జిల్లాల బాలల సంరక్షణ అధికారి రవికాంత్, నెహ్రు యువ కేంద్ర వాలెంటర్లు ఉల్లెంగుల రాజు పాల్గొన్నారు.






**జగిత్యాల పట్టణం లోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయం బ్రహ్మోత్సవాలలో జరిగిన “ శివ పార్వతుల కళ్యాణం” మరియు కుంకుమ పూజలలో పాల్గొన్న మహిళలు, భక్తులు, అన్ని వర్గాల ప్రజలు, పద్మశాలి సేవా సంఘ అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గం**

# అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు...

అంబేద్కర్ మహాశయుడు అందించిన రాజ్యాంగం పాలకులు తమకు అనుకూలంగా మార్చుకుని పాలన చేస్తారని బహుశా ఊహించి ఉండరు. పేదలు పేదలుగానే ఉంచేలా పథకాలో మోసం చేస్తారని అనుకుని ఉండరు. నిజంగా ఆయనో 25 ఏళ్లలో అద్భుత భారతం ఆవిష్కృతం అవుతుందని రాజ్యాంగ రచన సందర్భంగా భావించి ఉంటారు. కానీ అలా జరగలేదు. అందుకు తాజా పరిస్థితులే నిదర్శనం. నిజానికి ఇంకా మన నేతలు పేదలగురించి, ఉచిత పథకాల గురించి మాట్లాడడమే తప్ప వారి ఉన్నతికి ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే కులవ్యవస్థను వ్యతిరేకిస్తున్న వారంతా మళ్ళీ కుల వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నారు. కులాల వారిగా సమాజాన్ని విభజించి పథకాలు అమలు చేస్తున్నారు. నిజంగగా ఇలాంటి పరిస్థితి వస్తుందని బహుశా ఆ మహాను భావుడు ఊహించ ఉండరు. రాజ్యాంగం ఇంతకాలం కేవలం రాజకీయనాయకుల అవసరాలను మాత్రమే తీర్చింది. పెత్తందారీలకుమాత్రమే మేలు చేసింది. బడాబాబులను మరింత పెద్దవారుగా ఎదగడానికి దోహదపడింది. సామాన్యులు సామాన్యులగానే ఉండి పోయారు. నిరంతరాయంగా రాజకీయ నేతలు పదవులు పట్టుకుని వేలాడడం వల్లనే రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. పేదలకు రక్షణ కల్పించలేక పోతున్నది. రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా పాలన చేస్తున్నారు. తాము చెప్పిందే రాజ్యాంగం అన్నరీతిలో సాగుతున్నారు. అందరికీ సమాన స్థాయిలో నాణ్యమైన విద్య,వైద్యం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందివ్వలేకపోవడం వల్ల రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. ఇది రాజకీయ నాయకుల కురుచ బుద్ధి వల్ల, స్వార్థం వల్ల, అధికార యావ వల్ల అని తేలింది.అందుకు కారణం రాజకీయాలే అని విద్యావేత్తలు, ఆర్థిక నిపుణులు, సామాజిక శాస్త్రవేత్తలు ఇప్పుడు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. విద్య, ఉద్యోగం,వైద్యం వంటి వాటిల్లో ఖచ్చితమైన హామీని పొందలేకపోయారు. ఇవన్నీ చర్చించాల్సిన సమయం ఇప్పుడు వచ్చింది. రాజ్యాంగం లో ఉన్న అంశాలను చర్చించాలి.ఎక్కడ మనం విఫలం అయ్యామో చర్చించాలి. కారకులు ఎవరో తేల్చాలి. రాజ్యాంగం అంటూ మార్చాల్సి వస్తే రాజకీయ నాయకుల పెత్తనం లేకుండా ఉండేలా చూసుకోవాలి. రాజ్యాంగం అంటే శిలాశాసనంగా ఉండాలి. దానిని కాదని పక్కకు తొలగితే ఉరివేసే విధంగా శిక్షలు ఉండాలి. భయం ఉంటే తప్ప ప్రజలకు న్యాయం జరగదు. నిజానికి రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరంపై చర్చచేయాలి. రాజకీయ నాయకుల అభీష్టం మేరకు కాకుండా ప్రజల ఆలోచ నలకు అనుగుణంగా, సమాజాంలో అసవరాలకు అనుగుణంగా.. మారిన ప్రపంచ గతికి అనుగుణంగా మన రాజ్యాంగాన్ని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ఒకే వ్యక్తి జీవిత పర్యంతం పదవులను పట్టుకుని వేలాడే పద్ధతి పోవాలి. రిజర్వేషన్లు ఒకే కుటుంబంలో జీవితాంతం అనుభవించే



దశ పోవాలి. 140 కోట్ల మందికి అనుగుణంగా రాజ్యాంగం మారాలి. అంతరికీ సమాన ఫలాలు దక్కేలా చట్టాలు ఉండాలి. రిజర్వేషన్ల ఫలాలు అన్ని కుటుంబాలకు వరుసగా అందాలంటే ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రెండు పర్యాయాలు మాత్రమే దక్కాలి. రాజకీయంగా కూడా రిజర్వేషన్లు రావాలి. సర్పంచ్ మొదలు ఎంపిలు, ఎమ్మెల్యేల వరకు ఒక వ్యక్తి రెండు పర్యాయాలకు మించి పదవిలో ఉండకుండా.. అమెరికా అధ్యక్ష పాలన తరహాలో రిజర్వేషన్లు ఉండాలి. అప్పుడు ప్రజలకు మరిన్ని అవకాశాలు వస్తాయి. నేతలుతమకు అనుకూలంగా చెప్పినట్లుగా కాకుండా..రాజ్యాంగం మేధావుల సమక్షంలో ప్రజల అభీష్టం మేరకు మార్పులు,చేర్పులు జరగాలి. ప్రస్తుత రాజ్యాంగం మూలాలను విడవకుండా ఇందుకు సిద్ధపడాలి. అలా చేయడం ద్వారా ప్రజలకు రాజ్యాంగ రక్షణ దక్కగలదు. పేదరికంపై విజయం సాధించ గలిగే చర్యలు జరగడంలేదు. నిర్ణయాలు ఉండడం లేదు. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించలేని జాతీయ విద్యావిధానం అవసరమా అన్నది చర్చించాలి. ఉద్యోగాలు కల్పించలేని చదువులు అవసరమా అన్నది చర్చించాలి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన దగ్గర్నుంచీ లెక్కలేసుకుంటే ప్రజలకన్నా వ్యాపారులు, కార్పోరేట్లు, రాజకీయ నేతలే బాగుపడ్డారు. వారికోసం ప్రజల జీవితాలను పణంగా పెడుతూ వస్తున్నారు. ఓట్లను కొల్లగొట్టి అధికారం చెలాయిస్తున్నారు. నీతి వాక్యాలు ప్రవచిస్తున్న రాజకీయ నాయకులు అంతా ఇందుకు అతీతం కాదు. రాజ్యాంగం పటిష్టంగా ఉండి..రాజకీయ నాయకుల పెత్తనం లేకుంటే ఇలా జరిగేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. పాలకులు అంటే పన్నులు వేయడం..తాము అనుకున్న పనులు చేసుకోవడం...దర్జాగా ఎసి గదుల్లో సుఖాలు అనుభవించడం.. ప్రత్యేక విమానాల్లో విహారాలు చేయడం వంటివన్నీ ప్రజల జీవితాలను పణంగా పెట్టి చేయాల్సిన ఆగత్యం ఉందా అన్నది ఆలోచనచేయాలి. గత రెండేళ్లుగా పార్లమెంట్ సమావేశాలు సరిగా సాగడం లేదు. దాదాపు ప్రతి సమావేశంలో ప్రతిపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం చూస్తున్నాం. పార్లమెంట్ సాగకపోవడం అన్నది ఎందుకన్న ఆలోచన చేసేదెవరు. నిజానికి ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలకు ప్రభుత్వం జవాబు చెబుతూనే పార్లమెంట్‌ను సజావుగా నడిపించే అవకాశాలున్నాయి. ధరల పెరుగుదల, నిరుద్యోగం, మద్దతు ధరలు, రైతుల సమస్యలు, చర్చ చేయాల్సి ఉన్నా చేయడం లేదు. మన రాజ్యాంగం పటిష్టంగా ఉన్నా వీటిపై చర్చ జరగక పోవడానికి గల కారాణాలు ఏమిటన్నది ముందు చర్చించాలి. అంటే రాజకీయపెత్తనమే దీనికి కారణమని అర్థం అవుతోంది. ఇలా జరగడం అసవరమా అన్నది ముందుగా ఆలోచనచేయాలి. ఈ క్రమంలో రాజ్యాంగాన్ని పటిష్టం చేసుకోవాలన్న విషయంలో చర్చ చేయాలి. అది ప్రజలకు ఎలా ఉపయోగ పడగలదో ప్రజాభిప్రాయం తీసుకోవాలి. రాజ్యాంగాన్ని రద్దు చేయాలనే కొందరి కుట్రలను భగ్నం చేయాలి. రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్నారన్న వారు.. తమ వైఫల్యాలను ప్రజల ముందుంచాలి. ప్రజలకు లేదా సామాన్యులకు తమపాలనా కాలంలో ఎలా న్యాయం చేశారో చెప్పాలి. దేశ ప్రజలకు ఏమాత్రం మేలు జరగక పోవడానికి ఎవరు కారణమో చర్చించాలి. ఎస్సీ, ఎస్టీల జీవితాలుఎందుకు బాగుపడడం లేదో చర్చించాలి. విద్యా,వైద్యంలో ఎందుకు ముందుకు వెళ్లలేదో చర్చించాలి. అప్పుడే వైణల్యం ఎక్కడ ఉందో గుర్తించ గలం. అప్పుడే ముందుకు సాగగలం.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

కొత్త సంవత్సరం...మంచి నిర్ణయం

## స్నేహ హస్తం...

మహేంద్రగిరి అడవులలో ఒక కోతి కుందేలు స్నేహంగా ఉండేవి.కుందేలు అడవిలోని జంతువులకు పక్షులకు చక్కని వైద్యం చేసేది. కోతి వైద్యానికి సంబంధించి కావలసిన వనమూలికలు ఆకులు కుందేలు చెప్పినట్లు అడవిలో సేకరించి తెచ్చేది. కుందేలు వైద్యము లో తీరిక లేకుండా ఉన్నప్పుడు కోతి అడవిలో తిరిగి వనమూలికలు సేకరించేది. ఖాళీ సమయాల్లో ఆనందంగా కబుర్లు చెప్పుకునేవారు. హాయిగా గడిపేవారు. కుందేలు తన చక్కని వైద్యంతో అడవి జంతువులలో మంచి పేరు సంపాదించింది. అడవిలో జంతువులు తెచ్చి ఇచ్చిన కాయలు ఫలాలు కోతి కుందేలు చక్కగా ఆరగించేవి. వీరికి సమీపంలోనే ఒక గుంట నక్క నివసించేది. కోతి ,కుందేలు స్నేహంగా మెలగడం,



ఆనందంగా ఉండడం దానికి కన్ను కుట్టింది. కుందేలుకు వైద్యునిగా మంచి పేరు రావడం తో గుంట నక్కలో ఈర్ష అసూయ ద్వేషం పెరిగిపోయాయి. కోతి, కుందేలును విడదీయాలనుకుంది. వారి మధ్య పొగ పెట్టాలని అనుకుంది.

ఒకరోజు కోతి వనమూలికల సేకరణకు ఒంటరిగా వెళ్ళినప్పుడు మార్గంలో ఆపి"కోతి బావ! ఏమిటి ఈ మధ్య బాగా బక్క చిక్కిపోతున్నావు. సరైన ఆహారం తీసుకోవడం లేదా?"అని ప్రశ్నిస్తూనే కోతి సమాధానం చెప్పేలోపే"అయినా ప్రతిరోజు వనమూలికల సేకరణలో నువ్వు అలిసిపోతున్నావు. నువ్వు సేకరించిన వనమూలికలతో కుందేలు వైద్యం చేస్తూ జంతువులందరి లో వైద్యురాలుగా గుర్తింపు పొందింది. వారిచ్చే కాయలు ఫలాలు ఎక్కువ భాగం తింటూ తాను మాత్రం ఆరోగ్యంగా ఉంది. నిన్ను మాత్రం పట్టించుకోవటం లేదు. నువ్వు మంచివాడవు, అమాయకుడువు కాబట్టి , కుందేలు నిన్ను నచ్చినట్టు ఉపయోగించుకుంటుంది. నువ్వు తెచ్చే వనమూలికలు తోవైద్యం చేస్తూ, తాను వైద్యునిగా పేరుపొందింది."అని గుంట నక్క కోతి ముఖంలోకి చూసింది. కోతి గుంట నక్క వైపు చూసి "నేను వనమూలికల కోసం వెళ్లాలి తర్వాత మాట్లాడుకుందాం లే"అని అక్కడినుంచి వెళ్ళిపోయింది. గుంట నక్కకు కోతి తన మాటలు నమ్మిందో లేదో అర్థం కాలేదు. కానీ కోతిని కుందేలును విడదీయాలనే కుసంకల్పం మాత్రం వీడలేదు.

ఇంకోసారి కోతి వనమూలికల సేకరణకు వెళ్లిన విషయాన్ని గమనించి కుందేలు దగ్గరకు వచ్చింది."కుందేలు బావా!"అంటూ పలకరించింది."నక్క బావ! ఏమైనా అనారోగ్య సమస్య ఉందా?"అని కుందేలు అడిగింది."అలాంటిదేమీ లేదు బావ! నిన్ను ఒకసారి పలకరిద్దామని వచ్చాను.నీవు వైద్యములో పడి నీ ఆరోగ్యాన్ని పట్టించుకోవటం లేదేమో!. రోజురోజుకీ కాస్త బక్క చిక్కిపోతున్నావు. ఆహారం సరిగా తీసుకోవడం లేదేమో!. నీ స్నేహితుడు కోతి మాత్రం రోజురోజుకీ బలంగా తయారైపోతు న్నది. జంతువులు ఇచ్చే ఫలాలు కాయలు తానే ఎక్కువ తినేస్తుంది. నీకు ఏదో కొంచెం ఇస్తున్నది. వైద్యం చేసేది నీవు, ప్రయోజనం పొందేది కోతి"అంటూ లేనిపోని మాటలు కుందేలుతో చెప్పింది. కుందేలు నవ్వి"కోతి బావ! నాకు చాలా పనులు ఉన్నాయి. ఇటువంటి మాటలు చెప్పడానికి ఎప్పుడు నువ్వు నా దగ్గరికి రాకు. అనారోగ్య సమస్యలు ఉంటే రా!"అని చెప్పి పంపేసింది. గుంట నక్క మనసులో రగిలిపోయింది.

ఆ అడవిలో ప్రతి నూతన సంవత్సరం రోజున మృగరాజుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి అడవిలోని జంతువులు పక్షులు అడవిలో పూసిన పూలను పుష్ప గుచ్ఛముగా చేసి, పండ్లు కాయలు కానుకలుగా ఇస్తాయి.ఆ సంవత్సరం కూడా అడవిలోనే జంతువులు పక్షులు మృగరాజుకు శుభాకాంక్షలు తెలియజేయడానికి వెళ్లాయి. మృగరాజు శుభాకాంక్షలు తెలియజేసిన వచ్చిన జంతువులకు పక్షులకు చక్కని విందు ఏర్పాటు చేశారు. విందు అనంతరం జంతువుల పక్షులతో సమావేశం నిర్వహించారు. జంతువుల పక్షుల క్షేమ సమాచారాలు, సమస్యలు మృగరాజు తెలుసుకున్నారు. అనంతరం తన వైద్య సేవలతో జంతువుల పక్షుల అనారోగ్య సమస్యలు తీర్చుతున్న కుందేలును ఈ నూతన సంవత్సరం సందర్భంగా గౌరవించాలని నిర్ణయం తీసుకున్నామని సభా ముఖముగా

ప్రకటించి సాధారంగాకుందేలును ముందుకు ఆహ్వానించారు. సభకు గుంట నక్క కూడా వచ్చి ఉంది. కుందేలు ముందుకు వెళుతుండగానే, గుంటనక్క కోతి పక్కన చేరింది. కోతితో"చూసావా! శ్రమ నీది, గౌరవం కుందేలుది, ఇప్పటికైనా నువ్వు తెలుసుకో"అంటూ మరల విషపు ఆలోచనలు కోతిలో కలగజేయడానికి ప్రయత్నించింది. కోతి గుంట నక్కని చూసి నవ్వేసి ఊరుకుంది.

మృగరాజు ముందుకు వెళ్లిన కుందేలు మృగరాజును సభలో ఉన్న అన్ని జంతువులు, పక్షులను ఉద్దేశించి"మృగరాజ! నేను అడవిలో వైద్య సేవలు చక్కగా అందిస్తున్నానంటే దానికి ప్రధానమైన కారణం నా మిత్రుడు కోతి. సకాలంలో వనమూలికలు పసరు ఆకులు తెచ్చి ఇవ్వడం వల్ల వైద్యం సాఫీగా జరుగుతున్నది. అలాగే నేను శరీరానికి వచ్చే రోగాలను నయం చేయగలుగుతున్నాను. కానీ మనసులో చాలామందికి పెరిగిపోతున్న ఈర్ష ద్వేషాలు అసూయ లకు మందులు ఇవ్వలేకపోతున్నాను. ఆ రోగాలను నయం చేసినప్పుడే అడవిలోని జంతువులు పక్షులు ఆనందంగా కలిసిమెలిసి జీవించగలవు. లేదంటే ఒకరి మధ్య ఒకరికి ఈర్షద్వేషాలు పెరిగిపోయి, సంతోషం నశిస్తుంది. అందుకే ఈ నూతన సంవత్సరం నుండి మీరు వారంలో ఒకరోజైనా ఈర్ష ద్వేషాలు మనసులో తొలగి మానవతా విలువలు పెంపొందించే నైతిక విలువలు బోధించే కార్యక్రమం చేపట్టాలి.అలాగే ఈ గౌరవంలో నా మిత్రుడు కోతిని కూడా భాగస్వామ్యం చేయాలని"కోరింది. జంతువులు, పక్షులు కుందేలు మాటలు విని కరతాళ ధ్వనులు చేశాయి. అప్పుడు కోతి పక్కనే ఉన్న గుంట నక్క మొఖం చూసింది. గుంట నక్క తలదించుకుంది. మృగరాజు కోతిని కూడా వేదికపైకి ఆహ్వానించి కుందేలు, కోతులను చక్కగా గౌరవించారు. అలాగే వారంలో ఒకరోజు నైతిక విలువలకు సంబంధించిన తరగతులకు అడవిలోని జంతువులు పక్షులు హాజరవ్వాలని ఆ తరగతుల బాధ్యతలను అనుభవజ్ఞులైన ఎలుగుబంటి తీసుకోవాలని సభాముఖంగా ప్రకటించారు. జంతువులు పక్షులు ఆనందం వ్యక్తం చేశాయి. నూతన సంవత్సరంలో తీసుకున్న కొత్త నిర్ణయం అడవిలోని జంతువులకు చాలా మేలు చేకూర్చింది.

– మొర్రి గోపి
కవిటి, శ్రీకాకుళం జిల్లా
8897882202

## తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మగ్దూం మొహియుద్దీన్

### ఫిబ్రవరి 4...మగ్దూం మొహియుద్దీన్ జయంతి

హైదరాబాద్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచమంతా గర్వించేలా, గౌరవించేలా తన గళం (ఉపన్యాసం) తోనూ, కలం తోనూ ప్రచారం చేసిన గొప్ప వ్యక్తి మగ్దూం మొహియుద్దీన్. భారత దేశంలో వచ్చిన ప్రగతి శీల రచయితల ఉద్యమానికి హైదరాబాద్‌లో జీవం పోసింది మఖ్దుమే. నాలుగు దశాబ్దాలకు పైగా కమ్యూనిస్టు ఉద్యమాలకు, సాహిత్య సృజనకు తన జీవితాన్ని అంకితమిచ్చాడు. మొక్కవోని ధైర్యంతో కులమతాల కతీతంగా పేదల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి ఆయన కృషి చేశాడు.

మగ్దూం మొహియుద్దీన్ ప్రముఖ అధ్యాపకుడు, ఉర్దూ కవి. 'షాయరే ఇంక్విలాబ్' (ఉద్యమ కవి, విప్లవ రచయిత) బిరుదాంకితుడు. కవియేగాక నాటక కర్త, గాయకుడు, నటుడు కూడా. ఇతని



గజల్ లు, పాఠ్యాంశాల లోను, సినిమాల లోనూ ఉపయోగించాడు. ఆయన రాసిన 'ఏ జంగ్ హై జంగే ఆజాదీ' 'ఎక్ చంబేలీకె మండ్వే తలే' అనే గీతాలు ప్రసిద్ధి పొందాయి. ఉర్దూ మహా కవిగా ప్రపంచాన్ని ఉర్రూతలూగించాడు.

మగ్దూం మొహియుద్దీన్ తెలంగాణ లోని మెదక్ జిల్లా ఆందోల్లో 1908, ఫిబ్రవరి 4 న జన్మించాడు. ఆయన పూర్తిపేరు అబూ సయిద్ మహ్మద్ మఖ్దూమ్ మొహియొద్దీన్ ఖాద్రి. అయన పూర్వీకులు ఉత్తర ప్రదేశ్ లోని ఆజంగఢ్‌లో ఉండేవాడు. ఆయన తాత (తల్లితండ్రి) రషీదుద్దీన్ ఔరంగజేబు సైన్యాలతో పాటు దక్కన్ పీఠభూమికి వచ్చాడు. అలాగే, మరో తాత (తండ్రికి తండ్రి) సయ్యద్ జాఫర్ అలీ కూడా ఉత్తర ప్రదేశ్ షాజహానాబాద్ నుండి 1857లోనే దక్షిణానికి వచ్చాడు.ఆ కుంటుంబ మంతా హైద్రాబాద్ దక్కన్ పరిసరాలకు చేరింది. ఆయన తండ్రి గౌస్ మొహియొద్దీన్ నిజాము ప్రభుత్వంలో సూపరింటెండెంటుగా పని చేసేవాడు. బతకడానికి పెయింటింగ్స్, సినిమా తారల ఫొటోలు అమ్మాడు. ట్యూషన్లు చెప్పాడు, పత్రికల్లో పనిచేశాడు. ఆయన రాసిన 'గోథే ప్రేమ లేఖలు' 'మక్తబా' అనే స్థానిక ఉర్దూ పత్రిక అచ్చు వేసింది.

నాగపూర్ కామ్రేడ్ల సహాయంతో 1930–40లలో హైద్రాబాద్‌లో 'స్టూడెంట్స్ యూనియన్' ప్రారంభించాడు. 1940లో తన సహచరులతో కలిసి కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. చంద్ర రాజేశ్వర రావు, గులాం హైదర్, రాజ బహుదూర్ గౌర్, హమీదలీ ఖాద్రీ లాంటి నాయకులతో కలిసి పని చేస్తుండేవాడు. అక్తర్ హుస్సేన్ రాయ్‌పురి, సిబ్తె హసన్‌లతో కలిసి హైద్రాబాద్‌లో 'అభ్యుదయ రచయితల సంఘం' స్థాపించాడు. సరోజినీ నాయుడు నివాసమైన గోల్డెన్ త్రెషోల్డ్లో డాక్టర్ జయసూర్య, జె.వి.నరసింగరావు లతో కలిసి సాహిత్య, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చలు జరుపుతుండేవాడు. చార్మినార్ సిగట్ ఫ్యాక్టరీ, బట్టల గిర్నీ, అల్విన్, షాబాద్ సిమెంట్, ఎన్ ఎస్సార్ రైల్వే ఎంప్లాయిస్, ఎలక్ట్రిసిటీ, సి.డబ్ల్యు.డి. మున్సిపాలిటీ, బటన్ ఫ్యాక్టరీ వంటి వందల కంపెనీల్లోని కార్మిక సంఘాలకు మఖ్దూమ్ అధ్యక్షుడయ్యాడు. అహో రాత్రులు వారి సంక్షేమం కోసం కృషి చేశాడు. స్టేట్ అసెంబ్లీలో మాట్లాడినా, బయట కార్మిక సంఘాలలో మాట్లాడినా ఆయన వాగ్ధాటికి ఎదురుండేది కాదు. విషయం సూటిగా, స్పష్టంగా, దృఢంగా, బలంగా చెప్పేవాడు. నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యాడు. 1957లో మెదక్ నుండి పార్లమెంట్‌కు పోటీ చేసి ఓడిపోయాడు. శాసన మండలికి ఎన్నికై 1969లో కన్నుమూసే దాకా కమ్యూనిస్టు నేతగా ఆ పదవిలో కొనసాగాడు. మఖ్దూం కార్మిక నాయకుడు, శాసన మండలి సభ్యుడు. ఫాసిజానికి వ్యతిరేకంగా సమసమాజ స్థాపనకోసం క్రియాశీలంగా రాజకీయాల్లో పాల్గొన్నాడు. ప్రగతిశీల భావాలతో పీడితుల పక్షాన కలమెత్తి నమ్మిన సిద్ధాంతానికి జీవితాన్నంకితం చేసి అమరుడైనాడు. కమ్యూనిస్టు అయిన మఖ్దూం మతాన్ని దూషించ లేదు, అనుసరించ లేదు. హైద్రాబాద్ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ శాఖకు తొలి కార్యదర్శి. నిజాం పాలనకు వ్యతిరేకంగా సాగిన ప్రపంచ ప్రసిద్ధ తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య పాత్రధారి. సాయుధ పోరాటానికి ముందు కారాగార శిక్షలు, పోరాటం తర్వాత అజ్ఞాత వాసం. హైద్రాబాద్ రాష్ట్ర శాసన సభ్యుడు (1952) శాసన మండలి సభ్యుడు, ప్రతిపక్ష నేత (1956–1969), భారత కార్మిక వర్గ విప్లవ చరిత్రలో ముఖ్య పాత్రధారి. ఎఐటియుసికి జాయింట్ సెక్రటరీ. నిజాముకు వ్యతిరేకంగా తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించాడు. ఢిల్లీలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) జాయింట్ సెక్రటరీగా కొంత కాలం ఢిల్లీలో ఉన్నాడు. 1952–55 మధ్య చైనా, సోవియట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలు, ఆఫ్రికన్ దేశాలు తిరిగి వచ్చాడు. ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య ప్రధాన కార్యాలయం వియాన్నాలో (1953–54) పనిచేశాడు.

1969, ఆగష్టు 25 తేదీన గుండె పోటుతో ఢిల్లీలో చనిపోయాడు. ఆయన పేరిట హైద్రాబాద్, హిమాయత్ నగర్‌లో సి.పి.ఐ. రాష్ట్ర కార్యాలయం మఖ్దూమ్ భవన్ నిర్మించారు.



–ఆర్కె సంగనభట్ల
9440595494

## యుద్ధానికి తెర దించేదెప్పుడు?

ఫిబ్రవరి 24 కిందటేడాది ఉక్రెయిన్‌పై రష్యా దాడులు మొదలు పెట్టిన రోజు. ఆ తరువాత రోజులు గడిచాయి. యుద్ధం ప్రారంభమై ఏడాది కావస్తోంది. తాజా పరిణామాలను చూస్తుంటే రష్యా –ఉక్రెయిన్ యుద్ధం మరి కొంత కాలం కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. యుద్ధ




రంగంలో రష్యాకు దీటుగా బదులిస్తున్న ఉక్రెయిన్‌కు ఇప్పటివరకు అనేక పశ్చిమ దేశాలు ఆయుధాలిచ్చి సాయం చేశాయి. అయితే ఇవన్నీ డిఫెన్స్ కోసమే పనికొచ్చాయన్నది ఉక్రెయిన్ ప్రెసిడెంట్ జెలెన్ స్కీ వాదన. రష్యా బలగాలపై ఎదురుదాడి చేయడానికి అత్యాధునిక ఆయుధాలు ముఖ్యంగా ఎంఒన్ అబ్రామ్స్, లెపర్డ్ టూ యుద్ధ ట్యాంకులు ఇవ్వాలని కొంత కాలంగా ఆయా దేశాలపై ఉక్రెయిన్ ఒత్తిడి తీసుకు వస్తోంది. అయితే ఈ యుద్ధ ట్యాంకులు ఇవ్వడానికి మొదట్లో అమెరికా, జర్మనీ అంగీకరించలేదు. దీని వల్ల అంతిమంగా అణ్వాయుధ యుద్ధం వస్తుందని భయపడ్డారు. ఈ నేపథ్యంలో నాటో కూటమిలో తేడాలు కూడా వచ్చాయి. అయితే చివరకు కథ సుఖాంతమైంది. ఉక్రెయిన్ కోరిన యుద్ధ ట్యాంకులు ఇవ్వడానికి అగ్ర రాజ్యాలు అంగీకరించాయి. అమెరికా నుంచి 30 ఎంఒన్ అబ్రామ్స్ ట్యాంకులు, జర్మనీ నుంచి 14 లియోపార్డ్ 2 యుద్ధ ట్యాంకులు అతి త్వరలో ఉక్రెయిన్‌కు అందుతాయి. ఈ రెండు యుద్ధ ట్యాంకులు చాలా శక్తివంతమైనవి. యుద్ధరంగంలో శత్రువులను దెబ్బ తీయడానికి అత్యంత అధునాతన టెక్నాలజీ తో రూపొందించిన యుద్ధ ట్యాంకులు ఇవి. దీంతో రష్యాఉక్రెయిన్ యుద్ధం కొత్త రూపందాల్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నిర్ణయాన్ని రష్యా తీవ్రంగా పరిగణిస్తోంది. ఇది తమను రెచ్చగొట్టడమే అవుతుందన్నారు రష్యా నాయకులు.

### నాటో కూటమే చిచ్చుపెట్టిందా?

నాటో కూటమిలోకి ప్రవేశించడానికి ఉక్రెయిన్ చేస్తున్న ప్రయత్నాలే మౌలికంగా రష్యా దాడులు చేయడానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ఉక్రెయిన్‌లోకి నాటో కూటమి సేనలు ప్రవేశిస్తే తమ దేశ భద్రతకు ప్రమాదం ముంచుకొస్తుందనేది రష్యా అధ్యక్షుడు పుతిన్ వాదన. దీంతో నాటో సేనల నుంచి రష్యాను కాపాడుకోవడానికే ఉక్రెయిన్‌పై యుద్ధం మొదలుపెట్టినట్లు పుతిన్ తన వాదన వినిపించారు. అయితే రష్యా సేనల దాడులు తీవ్రతరం కావడంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ దేశ ప్రయోజనాల రీత్యా రెండు నిర్దిష్ట ప్రతిపాదనలు చేశాడు. మొదటిది%ూ% నాటో కూటమిలో చేరడానికి ఉక్రెయిన్ ఎలాంటి ప్రయత్నం చేయదు.రెండోది ఉక్రెయిన్‌లోని రష్యా జాతీయులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై రాజీకి సిద్ధం. వాస్తవానికి ఈ రెండు ప్రతిపాదనలు చాలా కీలకమైనవి. రష్యా సేనల దాడికి భయపడి కావచ్చు.. మరో కారణంతో కావచ్చు ఉక్రెయిన్ ఒకటి కాదు%ూ% నాలుగు అడుగులు వెనక్కి వేసినట్లే. జెలెన్ స్కీ మెట్టుదిగి కీలకమైన ప్రతిపాదనలు చేసినా రష్యా దాడులు ఆగలేదు. ఉక్రెయిన్ యుద్ధంతో నాటో దేశాలకు ఒక గుణపాఠం చెప్పాలనేది పుతిన్ వ్యూహంగా కనిపిస్తోంది. భవిష్యత్తులో రష్యా చుట్టుపక్కల ఏ దేశమైనా నాటో కూటమి పేరు ప్రస్తావించడానికి కూడా భయపడాలి అన్నట్లుగా ఉంది పుతిన్ తీరు. పుతిన్ ఇంత దూకుడుగా ఉన్నా ఆయనను అదుపులో పెట్టడానికి అమెరికా సహా ఏ అగ్రరాజ్యం ప్రయత్నించలేదన్న విమర్శలున్నాయి. ఉక్రెయిన్‌తో పోలిస్తే రష్యా మిలిటరీపరంగా బాగా శక్తివంతమైన దేశం. ఏడాదిగా జరుగుతున్న యుద్ధంలో సహజంగా రష్యానే పైచేయి సాధించింది. ఉక్రెయిన్ టోటల్‌గా డిఫెన్స్‌లో పడింది.

## చట్టసభల్లో అతిశయ ప్రసంగాలు

ప్రతిసారి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు, అసెంబ్లీల బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజు రాష్ట్రపతి లేదా గవర్నర్లు చేసే ప్రసంగం ఒక లాంఛనప్రాయంగా మారుతోంది. ప్రభుత్వాలు అద్భుతాలను రంగరించి ప్రసంగ పాఠంలో చేరుస్తున్నారు. నిజానికి రాష్ట్రపతి ప్రసంగాలకు ఎంతో ప్రామాణికత ఉంటుంది. నిజానికి ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని మాత్రమే రాష్ట్రపతి చదువుతారు. అలాగే రాష్ట్రాల్లో గవర్నర్ ప్రసంగాలు కూడా ఇదే కోవలోకి వస్తాయి. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తయారుచేసిన ప్రసంగ పాఠాలను చదువుతారు. అయితే రాష్ట్రపతి లేదా గవర్నర్లు ఈ సందర్భంగా ఏదైనా అభ్యంతరాలు చెప్పిన సందర్భం బహు అరుదు. పాలకులు ఆత్మవిమర్శ



చేసుకుని ప్రసంగాన్ని రూపొందించి ఉంటే ప్రజలకు దార్శనికత ఉండేది. అనేకానేక సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కరించిన వాటి గురించి ప్రసంగంలో ప్రస్తావించి ఉంటే హుందాగా ఉండేది. ప్రతి రాష్ట్రపతి, తన ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం మామూలే. కాని, ఇతర రాజకీయ నాయకులు సభలో చేసే ప్రసంగాలు, ఎన్నికల సభల్లో చేసే ప్రసంగాలకు అది భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వ గణాంక వివరాలను ప్రస్తావించడం మాత్రమే కాక, దేశ ప్రజలను చైతన్యపరిచే, వారికి ఆత్మస్థయిర్యం కలిగించే, భవిష్యత్ పట్ల ప్రేరణ కలిగించే అనేక అంశాలు ఇందులో చోటుచేసుకుని ఉండాల్సింది. అయితే రాష్ట్రపతి ముర్ము, తెలంగాణ గవర్నర్ తమిళసైల ప్రసంగంలో కేవలం గణాంక వివరాలను మాత్రమే చెప్పి సర్కార్‌ను ఆకాశానికెత్తడానికే పరిమిత మయ్యారు. ఇది కేవలం వారు సొంతంగా చేసిన ప్రంగంకాదు కనుక తప్పు పట్టడానికి లేదు. వివిధ సమస్యలను పరిష్కరించే క్రమంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫల మయ్యాయి. ప్రతిపక్షాలు ఎంత నిరసన వ్యక్తం చేసినా పార్లమెంట్‌లో సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం ముందుకు రావడంలేదు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే అటు ప్రభుత్వ పక్షాన, ఇటు ప్రతిపక్షాల తరఫున సమర్థంగా మాట్లాడే నేతలు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఆర్థిక సర్వేలోనే ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరిగిపోతున్న విషయాన్ని ప్రస్తావించారు. దీనిపై చర్చించి ముందుకు సాగే ఆలోచన ఎక్కడా కానరావడం లేదు. ప్రతిపక్షాలను రెచ్చగొట్టడం, వారు గందరగోళం సృష్టిస్తే నెపం వారిమీదకు నెట్టివేసి తమ ఇష్టారాజ్యంగా బిల్లులను ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వాలకి అలవాటుగా మారిపోయింది. ముఖ్యంగా రాజ్యసభలో మైనారిటీలో ఉన్న ప్రభుత్వానికి సభ గందరగోళంలో పడితే బిల్లులను ఆమోదింప చేసుకోవడం సులభంగా మారింది.

# జాతీయ వార్తలు

## ఆక్రమిత పాక్‌లో ఆకలి, నిరుద్యోగం!..

### ప్రజలు వీధుల్లో....నాయకులు విదేశీ పర్యటనల్లో

**జమ్మూ కాశ్మీర్/న్యూ డిల్లీ ఫిబ్రవరి 03(ప్రజా మంటలు) :** పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్గిత్-బాల్టిస్థాన్‌లో ప్రజలు తమ నిత్యవసర వస్తువులను డిమాండ్ చేస్తూ నిరసనలు చేస్తున్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ప్రజలు వేగంగా క్షీణిస్తున్న ఉద్యోగాలు మరియు నిరుద్యోగంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసనల మధ్య పీఓకే అధ్యక్షుడు బారిస్టర్ సుల్తాన్ మహమూద్ చౌదరి రెండు వారాల విదేశీ పర్యటనకు వెళ్లడంతో పీఓకేలో ఆగ్రహం పెరిగింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్, గిల్గిత్-బాల్టిస్థాన్‌లో గోధుమ పిండి, పప్పు, విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలు వీధుల్లో నిరసనలు చేస్తున్నారు. ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున భూమి మరియు ఖనిజ గనులను ఆక్రమించడానికి పాకిస్తాన్ సైన్యం బాధ్యత వహిస్తుంది.

## ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజులపై బాంబే హైకోర్టులో పిటిషన్

**ముంబై, ఫిబ్రవరి 03(ప్రజా మంటలు):** ఇటీవల న్యాయవ్యవస్థపై వివాదాస్పద ప్రకటనలు చేసిన వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజులపై బాంబే హైకోర్టులో బాంబే లాయర్ల సంఘం బాంబే హైకోర్టు లో రిట్



పిటిషన్ దాఖలు చేసింది. ధన్‌ఖడ్, రిజిజులను వారి అధికారిక విధులను నిర్వర్తించకుండా నిరోధించాలని, వారి ప్రజా ప్రవర్తన మరియు ప్రకటనలు భారత రాజ్యాంగంపై విశ్వాసం లేకపోవడాన్ని చూపుతున్నందున, వారి రాజ్యాంగ పదవులను నిర్వహించడానికి అనర్హులుగా ప్రకటించాలని పిటిషన్ డిమాండ్ చేసింది.

వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధన?డ్, కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు తమ బాధ్యతారాహిత్య ప్రకటనలతో బహిరంగంగా సుప్రీంకోర్టు ప్రతిష్టను దిగజార్చారని బాంబే లాయర్స్ అసోసియేషన్ పిటిషన్‌లో పేర్కొంది. వైస్ ప్రెసిడెంట్ జగదీప్ ధన్ ఖడ్, అసలు రాజ్యాంగ సూత్రాన్ని ఉదహరిస్తూ న్యాయవ్యవస్థ అధికారంపై ప్రశ్నలు లేవనెత్తారు.

## సిద్ధిఖీ కప్పన్ లక్నో జైలు నుంచి విడుదల

### కేరళ జర్నలిస్టు 28 నెలలు జైలులో

**లక్నో ఫిబ్రవరి 03 (ప్రజా మంటలు):** దాదాపు 28 నెలల జైలు జీవితం తర్వాత, కేరళ జర్నలిస్టు సిద్ధిఖీ కప్పన్ గురువారం జైలు నుంచి విడుదలయ్యారు. సిద్ధిఖీ కప్పన్ మరియు మరో ముగ్గురిని అక్టోబర్ 2020లో హత్రాస్‌కు వెళుతుండగా అరెస్టు చేసినట్లు ఒక అధికారి తెలిపారు.



అత్యాచారానికి గురై దళిత మహిళ చనిపోయింది. జైలు నుంచి వచ్చిన కప్పన్ మాట్లాడుతూ, 28 నెలల తర్వాత జైలు నుంచి బయటకు వచ్చాను, నాకు మద్దతుగా నిలిచిన మీడియాకు ధన్యవాదాలు. నాపై తప్పుడు ఆరోపణలు చేశారని, బయటకు రావడం సంతోషంగా ఉందన్నారు. కప్పన్‌ను జైలు నుంచి విముక్తి చేస్తూ బుధవారం లక్నో కోర్టులో రెండు బెయిల్ బాండ్లను దాఖలు చేశారు.

## బడ్జెట్‌లో జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు ఊరట, జరిమానా ప్రభుత్వమే చెల్లిస్తుంది!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 03 (ప్రజా మంటలు):** జరిమానా లేదా బెయిల్ మొత్తాన్ని కూడా చెల్లించలేని, జైళ్లలో ఉన్న పేద ఖైదీలకు ఆర్థిక సహాయం చేస్తామని బడ్జెట్ ప్రసంగంలో సీతారామన్ చెప్పారు. ఖైదీలు నిరుపేదలు మరియు జరిమానా లేదా బెయిల్ చెల్లించలేరు, అతను చెప్పాడు. వారికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. మనస్సాక్షికి సంబంధించిన ఖైదీలకు సంబంధించిన కేసులకు ప్రాధాన్యత ఇస్తామని గతేడాది ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ చెప్పారు.

## ముజాహిదీన్‌లను యుద్ధానికి సిద్ధం చేయడం పెద్ద తప్పు

### -పాకిస్థాన్ అంతర్గత మంత్రి

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 03 (ప్రజా మంటలు):** పెషావర్ మసీదు ఆత్మాహుతి దాడి తర్వాత, పాకిస్తాన్ ఇప్పుడు తన చర్యలకు పశ్చాత్తాపపడుతోంది. ముజాహిదీన్‌లను యుద్ధానికి సిద్ధం చేయడం పెద్ద తప్పు అని పాకిస్థాన్ హెూం మంత్రి రాణా సనావుల్లా నేషనల్ అసెంబ్లీలో అంగీకరించారు. పార్లమెంటు ఎగువ సభను ఉద్దేశించి సనావుల్లా మాట్లాడుతూ, "మేము ముజాహిదీన్‌లను సిద్ధం చేయాల్సిన అవసరం లేదు, మేము ముజాహిదీన్‌లను సృష్టించాము, ఆపై వారు ఉగ్రవాదులుగా మారారు, అంతకుముందు, పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ జాతీయ అసెంబ్లీలో మాట్లాడుతూ, జాతీయ భద్రతా కమిటీ ఉగ్రవాదులపై ఆపరేషన్‌పై దేశం నిర్ణయం తీసుకుంటుంది. మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వం నిషేధిత తెహ్రీక్-ఇ-తాలిబాన్ పాకిస్థాన్ లేదా పాకిస్థానీ తాలిబాన్ ఉగ్రవాదులను విడుదల చేసిందని పాక్ అంతర్గత మంత్రి సనావుల్లా ప్రకటన చేశారు. జనవరి 30న పెషావర్‌లోని మసీదు దాడి తర్వాత 100 మంది మరణించగా, 220 మందికి పైగా గాయపడ్డారు. మసీదు సెంట్రల్ హాల్‌లో మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చేసుకున్నాడు.

## దేవాలయాలు, ప్రార్థనా స్థలాలు, లాభాలు ఆర్జించే వేదికలు కాదు: మద్రాసు హైకోర్టు

**చెన్నై ఫిబ్రవరి 03 (ప్రజా మంటలు):** భక్తులను తప్పుదోవ పట్టించి, విరాళాలు సేకరిస్తూ దేవాలయాల పేరుతో రూపొందించిన అక్రమ/అనధికార వెబ్‌సైట్‌లను మూసివేయాలని మద్రాసు హైకోర్టు ఆదేశించింది. దేవాలయాలు ప్రార్థనా స్థలాలని, ప్రజలు శాశ్వత శాంతి మరియు సామరస్యాన్ని పొందేందుకు వెళతారని జస్టిస్ ఆర్ మహదేవన్ మరియు జస్టిస్ సత్య దేవాలయాలను లాభసాటిగా మార్చకూడదు. అందుకే ఆలయ అధికారిక వెబ్‌సైట్‌లో కాకుండా థర్డ్ పార్టీలు ఆలయాల పేరుతో వెబ్‌సైట్లు సృష్టించి డబ్బులు వసూలు చేయరాదని కోర్టు పేర్కొంది. ఆలయాల అధికారిక వెబ్‌సైట్‌లు మినహా, ఇతర వెబ్ సైట్లు భక్తులకు ఎలాంటి సేవలు అందించకుండా చూడాల్సిన సమయం ఆసన్నమైందని కోర్టు పేర్కొంది. వేరే వెబ్‌సైట్



ఉండకూడదు. ఈ విషయంలో పిటిషనర్లు హైకోర్టు తలుపులు తట్టారు. ఆలయ అధికారులకు తెలియకుండానే వివిధ వెబ్‌సైట్లు సృష్టించారు. దేవాలయం పేరుతో వెబ్‌సైట్లు డబ్బులు దండుకునేవి. కొంతమంది అనధికార వ్యక్తులు ప్రార్థనలు చేసేందుకు ఆలయంలోకి ప్రవేశిస్తున్నారని కూడా వాదించారు. దేవాలయాల హక్కులను పరిరక్షించడంతోపాటు ఈ అక్రమాలకు ముగింపు పలకాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోర్టు సూచించింది. సైబర్ క్రైమ్ వింగ్ అధికారుల సహాయంతో అక్రమ వెబ్‌సైట్‌ను మూసివేయాలని కోర్టు ఆదేశించింది.





### మనిషికి జన్మనిచ్చేది అమ్మ- పునర్జన్మ నిచ్చేది రక్తదాత

# రక్తదానం మహాదానం

- 4050 పైగా రక్తదాతలను సేకరించిన కటుకం గణేష్
- రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ సామాజిక సేవకుడిగా అవార్డు
- యువకుల్లో రక్తదానంపై ఉన్న అపోహలను తొలిగించిన గణేష్
- 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్న గణేష్..

యువతలో రక్తదానంపై ఉన్న అపోహలను తొలిగించేందుకు చేసిన ప్రయత్నం ఫలించింది. ఇప్పటికి మరికొంత యువతలో ఇంకా అపోహలు తొలిగిపోలేవు. రక్తదాన ఆవశ్యకతను వివరించి రక్తదాతలను ప్రోత్సహించేందుకు వీలుగా ప్రభుత్వ పక్షాన కూడా కార్యక్రమాలు నిర్వహించారు.

గత 15 సంవత్సరాలలో

నా విన్నపానికి స్పందించి సకాలంలో రక్తదానం చేసిన దాతలందరికి పేరు పేరున కృతజ్ఞతలు...

నా ఆలోచన

నాఆలోచనకనుగుణంగా ముందడుగు వేసిన యువజనుల, స్వచంద సంస్థల సహాయ సహకారాలు మరువరానిది...

కటుకం గణేష్....

ప్రాణాలు నిలిపేది రక్తదానం ప్రాణపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి పునర్జన్మ ప్రసాదించేది రక్తం... అందుకే రక్తదానాన్ని ప్రాణదానంతో సమానమంటారు ....

### ప్రాణాలు పోసే శక్తి మనకు ఉందా ?

అంతా దైవదీనం..... అంటూ ఎవరైన ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని చూసి నిట్టూరిస్తాము. కానీ ఒక రకంగా ప్రాణంపోసే శక్తి వైద్యులకే కాదు మనకు కూడా ఉందనే విషయాన్ని విస్మరిస్తున్నాము.. రక్తదానంతో ఎందరికో జీవితాలను ఇవ్వగలరనీ, మరెందరికో పునర్జన్మను కల్పించే అవకాశం ఒక రక్తదాతకే ఉందనే విషయాన్ని యువతరం గుర్తించుకోవాలి. రక్తదానంపై నానాటికి యువతలో సరైన అవగాహన లేకపోవడం రక్తదానంపై భయానికి గురవడం ఇంకా ఉంది. కనుకనే ఇప్పటికి ఆపత్సమయాలలో సకాలంలో రక్తం అందక ఎందరో మృత్యువాతకు గురవుతున్నారు . రక్తనిధి కేంద్రాలలో సైతం రక్తం అందుబాటులో లేకపోవడంతో అత్యవసర శస్త్ర చికిత్సల సమయాలలో వైద్యులు సైతం శస్త్రచికిత్స చేసేందుకు నిరాకరిస్తున్నారు. మరి అంతటి మహెూన్నత రక్తదానంపై యువతలో అవగాహన కల్పిస్తూ గత 15 సంవత్సరాలలో వేలాది మంది యువతతో రక్తదానం చేయించి రక్తదాన సందానకర్తగా ముందుకు సాగుతున్నాను.

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త రక్తదాన సంధానకర్త కోరుట్ల సిటికేబుల్ రిపోర్టర్ కటుకం గణేష్ 2007 సంవత్సరంలో కోరుట్ల పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్ లో ప్రసవ సమయంలో మహిళకు సకాలంలో రక్తం అందక కొట్టుమిట్టాడుతున్నా తరుణంలో ప్రత్యక్షంగా అక్కడే ఉన్న కటుకం గణేష్ చలించి వెంటనే ఓ మిత్రునితో రక్తదానం చేయించి తల్లిబిడ్డల సుఖప్రసవానికి దోహద పడ్డాడు. ఇలాంటి అత్యవసర సందర్భాలలో రక్తదాతలు అందుబాటులో ఉంటే ఎవరి ప్రాణాలైన కాపాడవచ్చనే ఆయన ఆలోచనకు బీజం పడింది ఇక్కడే !

తన ఆలోచనకనుగుణంగా ప్రణాళిక రూపొందించుకున్న గణేష్ పట్టణంలోని యువజన, స్వచ్ఛంధ సంస్థల సభ్యులను కలిసి రక్తదానంలో వారి భాగస్వామ్యతను తెలియపరచారు. గణేష్ ఆలోచనలకనుగుణంగా పట్టణంలోని యువజన సంఘాల సభ్యులు తమతమ రక్తనమూనా వివరాలను ఆయనకందించారు . రక్తనమూనాలు తెలియని వారికి ల్యాబ్ టెక్నిషియన్ అసోసియేషన్



సహకారంతో రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. ఇలా ఇప్పటికే వందలాది మంది రక్తనమూనా వివరాలను వారి ఫోన్ నంబర్లను సేకరించుకున్న గణేష్ . నాటినుండి నేటి వరకు ఎక్కడా రక్తదాతల విషయంలో వెనుకంజ వేయలేదు గణేష్ విన్నపానికి



స్పందించినా ఎందరో యువకులు రక్తదానంపై అవగాహన కల్పించుకుని స్వచ్ఛందంగా రక్తదానంపై తమ సుముఖతను తెలియపరుస్తూ తమ వివరాలను అందించారు. అంతే కాకుండా అత్యవసర శసచికిత్సల సమయంలో, ప్రసవాల ప్రాణదాతలయ్యారు. ఈ ఉద్యమం కోరుట్ల పట్టణానికి పరిమితం కాకుండా మెట్ పల్లి,జగిత్యాల, కరీంనగర్, ఆర్మూర్, హైదరాబాద్ లాంటి సుదూర ప్రాంతాలకు సైతం గణేష్ విన్నపంతో రక్తదానం చేసిన దాతలు కోకొల్లలు ...

ఇలా 2007 సంవత్సరంలో గణేష్ ప్రారంభించిన ఈ రక్తదాన ఉద్యమం గడిచిన 15 సంవత్సరాల కాల వ్యవధిలో పలు యువజన,స్వచ్చందదాతల సహకారంతో సుమారు 4050 మందికి పైగా రక్తదానాలు పూర్తయ్యాయంటే ఈదొక అసాధారణ కార్యక్రమం అని అనుకొక తప్పదు. ఇంతటి అసాధారణ కార్యక్రమాన్ని చేపట్టి రక్తదాన సంధానకర్తగా తన ఆశయాన్ని నెరవేర్చుకున్న గణేష్ సామాజిక దృక్పథానికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా 2015 సంవత్సరంలో అప్పటి ఆర్థిక శాఖమంత్రి , ఇప్పుడు ప్రస్తుతం ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేతుల మీదుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉత్తమ సామాజిక సేవకుడు 2015 లో అవార్డును అందుకున్నారు మరియు ప్రొ. జయశంకర్ స్మారక రాష్ట్ర స్థాయి పురస్కారం, కాళోజి పురస్కారం, గ్రామీణ కళాజ్యోతి జీవిత సాఫల్య పురస్కార అవార్డు, కోరుట్ల కు చెందిన ఈతరం



యూత్ ద్వారా బెస్ట్ బ్లేడ్ మోటివెటర్ -2010 అవార్డు,జగిత్యాల కళాశ్రీ వారిచే రాష్ట్ర స్థాయి అవార్డ్,కోరుట్ల కు చెందిన శాంతి యూత్ ద్వారా సామాజిక సేవకుడిగా ఉగాది పురస్కారం, రక్తదానం పై విశేష కృషీ చేస్తూ,యువత లో అవగాహన కల్పించినందుకు ఐ.బి యూత్ వారు సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డ్ పురస్కారం, కేరళ హైస్కూల్ వారిచే జీవిత సాఫల్య పురస్కార అవార్డ్,మెట్ పల్లి స్నేహలయ యూత్ ద్వారా రక్తదాన అవార్డ్, జగిత్యాల జిల్లా యువజన సంఘాల సమితి ద్వారా రాష్ట్ర స్థాయి అవార్డ్,ఆహా పౌండేసన్ ద్వారా సినీనటుడు ఆర్. నర్సింహా మూర్తి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి అవార్డ్,కోరుట్ల ఒకినోహ మార్షల్ ద్వారా రాష్ట్ర స్థాయి అవార్డ్, తెలుగు వెలుగు ఫౌండేషన్ ద్వారా జాతీయ మహానంది అవార్డును- 2022 వేములవాడలో అందుకున్నారు అంతేకాకుండా కోరుట్ల పట్టణంలో రక్తదానంలో చేస్తున్న కృషిని గుర్తించి అతనికి మరెన్నో అవార్డులు కటుకం గణేష్ అందించారు. ఇలా.... ఎన్నో..ఎన్నెన్నో .... అవార్డులను, పురస్కారాలను వివిద స్వచ్ఛంధ సంస్థల ద్వారా అందుకున్నారు.


ఇంకా అదే ఉత్సాహంతో సేవారంగంలో ముందు నిలవడం నిజంగా గర్వకారణం. సాధించాలనే తాపత్రయం ఉంటే అద్భుతాలు సృష్టించగలం అనే నానుడికి తగినట్లు గణేష్ కార్యాచరణ వేలాదిమందికి ప్రాణాలు పోసిందంటే ఈ సందర్భంగా ఆయనను మనస్ఫూర్తిగా అభినందించాల్సిందే...

సామాజిక వేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ మాట్లాడుతూ... ఒక మనిషికి అమ్మ జన్మనిస్తే రక్తదాత పునర్జన్మనిస్తాడు. కాబట్టి ప్రతి యువత వయస్సు తో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన యువకుల నుండి 50 సంవత్సరాల లోపు ప్రతి ఒక్కరూ రక్తదానం చెయ్యచ్చు దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి,మరో ప్రాణిని కాపాడి మీ జీవిత ధ్యేయాన్ని సాధించాలని, నా విన్నపానికి స్పందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన, రక్తదాతలకు పాధాబివంధనం తెలియజేసారు.

## అత్యాచారం కేసులో శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి నిర్దోషి- విడుదల

### వివాహాన్ని నిరాకరించే ప్రతి కేసు అత్యాచారం కాదు -సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 03 (ప్రజా మంటలు):** అత్యాచారం కేసులో పదేళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న వ్యక్తిని నిర్దోషిగా ప్రకటిస్తూ



సుప్రీం కోర్టు విడుదల చేసింది. పెళ్లి హామీని నిలబెట్టుకోలేని ప్రతి కేసు అత్యాచారం కాదన్నారు. ట్రయల్ కోర్టు మరియు హైకోర్టు శిక్షా ఉత్తర్వులను సుప్రీం కోర్టు పక్కన పెట్టింది, అయితే బాధితురాలికి పరిహారం చెల్లించడాన్ని సమర్థించింది. జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ బేలా ఎమ్ త్రివేదిలతో కూడిన ధర్మాసనం మాట్లాడుతూ, "అమ్మాయిని పెళ్లి చేసుకుంటానని నిందితుడు తీవ్రంగా వాగ్దానం చేసి ఉండే అవకాశాన్ని కొట్టిపారేయలేం. అంటే, కొన్ని అనుకోని పరిస్థితులు తరువాత అతని ముందు తలెత్తవచ్చు, అతను దానిని నియంత్రించలేకపోయాడు మరియు అతను తన ఇష్టానికి వ్యతిరేకంగా కూడా పెళ్లి వాగ్దానం నుండి వెనక్కి తగ్గవలసి వచ్చింది.

అటువంటి పరిస్థితిలో, అతను చేసిన వాగ్దానాన్ని తప్పుగా భావించి, ఆర్టికల్ 376 ప్రకారం అత్యాచారం కేసులో దోషిగా నిర్ధారించబడదు. తనను తాను వివాహం చేసుకున్నప్పటికీ, విడాకులు తీసుకున్న తర్వాత చాలా సంవత్సరాలు సహజీవనం చేస్తూ, నిందితుడితో సంబంధం పెట్టుకుని, మహిళ కూడా ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఈ కేసులో ఫిర్యాదుదారుడు ముగ్గురు పిల్లలతో ఉన్న వివాహిత అని, నిందితురాలు ఆమె ఇంటి ఎదురుగా అద్దెకు ఉంటున్నట్లు రికార్డుల్లోకి వచ్చింది. ఇద్దరూ దగ్గరయ్యారు. ఈ సంబంధం వల్ల 2011 లో ఒక బిడ్డ జన్మించింది. 2012లో ఫిర్యాదుదారుడు నిందితుడి గ్రామానికి వెళ్లగా అతడికి వివాహమై పిల్లలు కూడా ఉన్నారని తెలిసింది. ఆ తర్వాత కూడా ఆమె నిందితుడితో కలిసి వివిధ ప్రాంతాల్లో ఉంటోంది. 2014లో పరస్పర అంగీకారంతో భర్తకు విడాకులు ఇచ్చి ముగ్గురు పిల్లలను భర్త వద్ద వదిలేసింది. తర్వాత కొంత వివాదం ఏర్పడిందని, పెళ్లికి హామీ ఇచ్చిన తర్వాత నిందితుడితో శారీరక సంబంధాలు పెట్టుకున్నారు. నిందితుడు ఆమెను పెళ్లి చేసుకోవడానికి నిరాకరించాడని, ఫిర్యాదుదారు మార్చి 21, 2015న అత్యాచారం కేసు పెట్టింది.

## ఫిబ్రవరి 12న భారత్-పాకిస్థాన్ మ్యాచ్

### తొలి మ్యాచ్ ఉత్కంఠగా సాగే అవకాశం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 03 (ప్రజా మంటలు):** ఐసిసి టోర్నమెంట్ ఆడేందుకు భారత క్రికెట్ జట్టు మైదానంలోకి వెళ్లినప్పుడు, అభిమానులు ముందుగా చూసేది పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌నే. మహిళల టీ20 ప్రపంచకప్ ఈ నెల నుంచి ఆఫ్రికాలో ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 10 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో భారత్-పాకిస్థాన్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉండటంతో వీరి మధ్య తొలి మ్యాచ్ ఉత్కంఠగా సాగే అవకాశం ఉంది. ఐసీసీ మరో భారీ టోర్నీ ప్రారంభం కానుంది. తాజాగా భారత అండర్-19 టీ20 ప్రపంచకప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. ఇప్పుడు వరుసగా రెండో ప్రపంచకప్ టైటిల్‌ను సాధించాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఎనిమిదో సీజన్ మహిళల టీ20 ప్రపంచకప్ ఫిబ్రవరి 10 నుంచి 26 వరకు దక్షిణాఫ్రికాలో జరగాల్సి ఉంది. ఇందులో 10 జట్లు పాల్గొనుండగా, 17 రోజుల్లో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మ్యాచ్‌ల మధ్య అందరి దృష్టి భారత్-పాక్ మ్యాచ్‌పైనే ఉంటుంది. మహిళల టీ20 ప్రపంచకప్‌లో పాల్గొనే మొత్తం 10 జట్లను ఐదు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు.

ఆతిథ్య దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ మరియు శ్రీలంకతో జతకట్టింది. కాగా, భారత జట్టు పాకిస్థాన్, ఇంగ్లండ్, ఐర్లాండ్, వెస్టిండీస్‌తో పాటు గ్రూప్-బిలో చోటు దక్కించుకుంది. టీ20 మహిళల ప్రపంచకప్‌లో భారత జట్టు పాకిస్థాన్‌తో తలపడనుంది. ఫిబ్రవరి 12న భారత్, పాకిస్థాన్ మధ్య ఈ మ్యాచ్ జరగనుంది. ఈ గ్రూప్ నుంచి ఇరు జట్లు నాకౌట్‌కు చేరుకుంటే ఫైనల్‌లో తలపడవచ్చు. ప్రపంచకప్ ఫైనల్ ఫిబ్రవరి 26న జరగనుంది.

## 'బీజేపీ ప్రతికూల రాజకీయాలకు ప్రజలు స్పందించారు' అఖిలేష్ యాదవ్ ట్వీట్

**లక్నో, ఫిబ్రవరి 03 (ప్రజా మంటలు):** రాష్ట్రంలో గందరగోళం సృష్టించడం ద్వారా సామాజిక సామరస్యానికి భంగం కలిగించడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ అన్నారు. షారుఖ్ ఖాన్ సినిమా 'పఠాన్' ద్వారా ఎస్పీ అధ్యక్షుడు బీజేపీపై విరుచుకుపడ్డారు. 'పఠాన్' సూపర్‌హిట్ కావడం దేశంలోనూ, ప్రపంచంలోనూ సానుకూల ఆలోచనలకు విజయమని, బీజేపీ నెగిటివ్ రాజకీయాలకు తగిన సమాధానం అని ట్వీట్ చేశారు. బీజేపీ ప్రభుత్వం రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయలేకపోయింది, యువతకు ఉపాధి కల్పించలేకపోతోంది, కానీ



ఆ పార్టీ మంత్రులు, నాయకులు మాత్రం రైతులను రోడ్డున పడేయగలరు. అధికార అహంకారానికి బీజేపీ నేతలు అడ్డూఅదుపూ లేకుండా పోతున్నారు. లఖింపూర్ ఘటన అందరికీ గుర్తుంటుందని అఖిలేష్ అన్నారు. ఇప్పుడు మీరట్‌లో ఓ బీజేపీ నాయకుడు థార్ వాహనంతో యువకుడిపైకి దూసుకెళ్లాడు. అదేవిధంగా మీరట్‌లో స్కూటీపై వెళ్తున్న ఇద్దరు స్నేహితులను బీజేపీ నేత చితకబాదారు. అధికార రక్షిత రౌడీలు పెరిగిపోతున్నారు. కన్నౌజ్‌లో ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి విడిపించేందుకు వెళ్లిన రెవెన్యూ బృందంపై రాళ్ల దాడి జరిగింది. చెందిన వ్యక్తి పరిపాలన మరియు

## హన్మకొండ పరిధిలో
# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**హన్మకొండ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** హన్మకొండ పీఎస్ పరిధిలోని రౌడీ షీటర్ల కు కౌన్సిలింగ్ నిర్వహించారు. శుక్రవారం రౌడీ షీటర్ల కు పోలీసుస్టేషన్ లో



వారి వివరాలుఅడిగి, ప్రస్తుత జీవన విధానాన్ని తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, భూ కబ్జాదారులు మద్దతు ఇవ్వ కూడదని ఇనస్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. భవిష్యత్తులో మార్పు వచ్చిన వారిపై పోలీస్ డిపార్టుమెంటు రౌడీ షీట్ ఎత్తి వేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## ఇంద్రనీల్ బాబు
# జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన రఘునాథ్ రెడ్డి

**చిగురుమామిడి ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీకాంతరావు మనుమడు హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితెల సతీష్ కుమార్ తనయుడు భారత్ రాష్ట్ర సమితి యువ నాయకుడు ఇంద్రనీల్ బాబు జన్మదిన





వేడుకలను సింగపూర్లో క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా కెప్టెన్ కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఇంద్రనీల్ బాబు ను లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథరెడ్డి కలిసి పుష్ప గుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఒక వైపు జన్మదిన వేడుకలు మరోవైపు బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో నియోజవర్గంలోని ఏడు మండలాల నాయకులతోపాటు పెద్ద ఎత్తున సింగపూర్ కు జన్మదిన వేడుకలకు తరలివచ్చిన ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని
# సందర్శించిన జడ్పీ చైర్ పర్సన్

**మహాదేవపూర్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని సందర్శించారు, ఆసుపత్రిలోని దయాలసిస్ పరికరాలు,ఈసీజీ, ల్యాబ్ ఎక్సరే సదుపాయాలు ఆక్సిజన్ లైన్లు ఆపరేషన్ థియేటర్ ఆసుపత్రిలోని సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు, వైద్య రంగంలో తెలంగాణ ప్రభుత్వం ముందంజలో ఉందని గుర్తు చేశారు మంథని నియోజకవర్గంలోని



నాలుగు మండలాల ప్రజలు ఎన్నో ఏండ్లుగా అత్యవసర వైద్యసేవలు అందించే ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి అధ్వానంగా తయారవ్వడానికి చైర్మన్ హోదాలో ఉన్న ఎమ్మెల్యే నిర్లక్ష్యమే కారణమని అన్నారు, కలెక్టర్ సహాయ సహకారాలతో దయాలసిస్ సెంటర్ మంజూరు చేయించామని మంజూరైనాక మేము ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే గొప్పగా చెప్తున్నాడే కానీ దయాలసిస్ సెంటర్ ఏర్పాటు ఎంత వరకు వచ్చిందని పరిశీలన చేయడం లేదన్న విషయాన్ని ప్రజలు గమనించాలని, ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడం వల్లనే డెలివరీ కోసం వచ్చే తల్లులు జిల్లా కేంద్రానికి వెళ్తున్నారని యు.డి.సి. ని కూడా అందుబాటులో ఉండేలా చూస్తామని, డెవలప్మెంట్ చైర్మన్ గా ప్రజా ప్రతినిధిగా చిత్తశుద్ధి లేకనే ఆసుపత్రి బాగోగులు పట్టించుకోవడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ ఎంపీపీ బి. రాణి భాయ్, ఎంపీటీసీ మమత, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ మహిళ ఇంచార్జ్ కేదారి గీత, మండల యూత్ అధ్యక్షులు అలీ ఖాన్, టౌన్ అధ్యక్షులు కూర తోట రాకేష్, మండల నాయకులు కుంభం పద్మ, ఆన్కారి ప్రకాష్, మెరుగు లక్ష్మణ్, వెన్నంపల్లి మహేష్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళాతపస్వి పద్మశ్రీ, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహిత కె. విశ్వనాద్‌కు
# ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర కమిటి నివాళులు

**జనగామ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** కళాతపస్వి పద్మశ్రీ, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహిత కె. విశ్వనాద్ 1930 లో గుంటూరు జిల్లా పెద్ద పులివర్రు గ్రామంలో జన్మించిన విశ్వనాథ్ పాఠశాల విద్య విజయవాడలో, కాలేజీ విద్య డిగ్రీ వరకు గుంటూరులో చదివి, 27 ఏండ్లవయసులో 1957లో సినీ రంగంలో ప్రవేశించి, కళాతపస్విగా కీర్తిగడించి, అనేక జాతీయ పురస్కారాలందుకున్న విశ్వనాథ్, 2 ఫిబ్రవరి 2023 రాత్రి 11- 30 లకు 92 సంవత్సరాల వయసులో హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్రకమిటి నివాళులర్పిస్తోంది. కాశీనాధుని విశ్వనాథ్ తెలుగు సినిమా దర్శకుడు. ప్రశస్తమైన సినిమాలను సృష్టించి, తెలుగు సినిమాకు ఒక గౌరవాన్ని, గుర్తింపును తెచ్చిన వ్యక్తి, కె. విశ్వనాథ్. సౌండ్ రికార్డిస్టుగా చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టారు. ఆదుర్తి సుబ్బారావు దగ్గర కొన్నాళ్ళు సహాయ దర్శకుడిగా పనిచేశారు. అక్కినేని నటించిన ఆత్మ గౌరవం సినిమాతో విశ్వనాథ్ దర్శకుడిగా మారారు. ఈ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది బహుమతి లభించింది. ఆయన సినీ జీవితంలో పేరెన్నికగన్న చిత్రం శంకరాభరణం. ఇది జాతీయ పురస్కారం గెలుచుకుంది. భారతీయ కళల నేపథ్యంలో ఆయన తీసిన చిత్రాలు శంకరాభరణం, సాగరసంగమం, శృతిలయలు, సిరివెన్నెల, స్వర్ణకమలం, స్వాతికిరణం ప్రధామైనవి. సాంఘిక సమస్యలను ప్రస్తావిస్తూ ఆయన తీసిన చిత్రాల్లో సప్తపది, స్వాతిముత్యం, స్వయంకృషి, శుభోదయం, శుభలేఖ, ఆపద్బాంధవుడు, శుభసంకల్పం ముఖ్యమైనవి. కులవ్యవస్థ, వరకట్నం, తదితర సాంఘీక దురాచారాలు వీరి దర్శకత్వంలోని సినిమాలలో కథాంశాలుగా ఉంటాయి. చెన్నై లోని ఒక స్టూడియోలో సౌండ్ రికార్డిస్టుగా సినిమా జీవితాన్ని మొదలుపెట్టారు. అన్నపూర్ణ సంస్థ నిర్మించిన తోడికోడళ్ళు అనే సినిమాకు పనిచేస్తున్నపుడు దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుతో పరిచయం ఏర్పడి ఆయన వద్ద సహాయకుడిగా చేరారు. ఆయనతో కలిసి అన్నపూర్ణ వారి ఇద్దరు మిత్రులు, చదువుకున్న అమ్మాయిలు, డాక్టర్ చక్రవర్తి సినిమాలకు సహాయ దర్శకుడిగా పనిచేశారు. అప్పటికే ఆయన ప్రతిభను గుర్తించిన అక్కినేని నాగేశ్వరరావు తర్వాత



సినిమాకు దర్శకుడిగా అవకాశం ఇస్తానని వాగ్దానం చేశాడు. అలా డాక్టర్ చక్రవర్తి తర్వాత అక్కినేని నాయకుడిగా నిర్మించిన ఆత్మ గౌరవం సినిమాతో విశ్వనాథ్ దర్శకుడిగా మారారు. అప్పట్లో ఆకాశవాణి హైదరాబాదులో నిర్మాతగా ఉన్న గొల్లపూడి మారుతీరావు, రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి ఈ సినిమాకు కథను సమకూర్చగా, భమిడిపాటి రాధాకృష్ణ, గొల్లపూడి కలిసి మాటలు రాశారు. దుక్కిపాటి మధుసూదనరావు స్క్రీన్ ప్లే రాశాడు. ఈ చిత్రానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది బహుమతి లభించింది. సిరిసిరిమువ్వ సినిమాతో ఆయన ప్రతిభ వెలుగులోకి వచ్చింది. కె విశ్వనాథ్ మొత్తం 60 సినిమాలకు దర్శకత్వం వహించారు ఆయన జేవీ సోమయాజులతో చేసిన శంకరాభరణం ఒక మోస్తరు విజయాన్ని సాధించింది ఈ సినిమాతోనే కె విశ్వనాథ్ దర్శకుడుగా పేరు సంపాదించారు కే విశ్వనాథ్ దర్శకుడుగానే కాకుండా నటుడిగా నటించారు లాహిరి లాహిరి లాహిరిలో సినిమాలో ఆయన కథానాయకుడు హరికృష్ణకు తండ్రిగా నటించారు తర్వాత మిస్టర్ పర్ఫెక్ట్ లో హీరోయిన్ కాజల్ కు తాతగా నటించారు ఠాగూర్ సినిమాలో ముఖ్యమంత్రిగా నటించారు. బాలకృష్ణ నటించిన లక్ష్మీ నరసింహ లో బాలకృష్ణకు తండ్రిగా నటించారు తరువాత వెంకటేష్ హీరోగా నటించిన ఆడవారి మాటలకు అర్థాలే వేరులే సినిమాలో త్రిష కు తాతగా నటించారు. ఈయన సినిమాల్లో శాస్త్రీయ సంగీతం అందరిని అలరించింది సిరివెన్నెల , స్వర్ణకమలం ,స్వాతికిరణం లాంటి సినిమాల్లో శాస్త్రీయ సంగీతం కనిపిస్తుంది ఈయన దాదాసాహెబ్ ఫాల్కే 2016లో అందుకున్నారు అక్కినేని నాగేశ్వరరావు దగ్గుబాటి రామానాయుడు ఎల్వి ప్రసాద్ బొమ్మిరెడ్డి నాగిరెడ్డి బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి తరువాత ఈయన దాదాసాహెబ్ ఫాల్కే పొందారు. భావవాదంలో కూడా వీలైనంత ప్రగతిశీలతను తన కళా నైపుణ్యంతో, వినసొంపైన సంగీతాన్ని, హృదయాన్ని హత్తుకునే పదజాలంతో మానవ సంబంధాలను మహోన్నతంగా ఆవిష్కరించిన చలన చిత్రాలను తెలుగు ప్రజలకు అందించిన కళా తపస్వి కె.విశ్వనాథ్ గార్కి జోహార్లు.

సాంబరాజు యాదగిరి
రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రజానాట్యమండలి

# మెగా వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం

**జనగామ ఫిబ్రవరి 3 (ప్రజామంటలు):** సిపిఎం పార్టీ జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎసి రెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని జనగామ ఆర్.డి.వో సిహెచ్ మధుమోహన్ అన్నారు. శుక్రవారం రోజున పట్టణంలోని ఎల్లంల రోడ్డు ఎసి రెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో సిపిఎం జనగామ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్.వి.ఎం హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ రెవిన్యూ డివిజనల్ అధికారి సిహెచ్ మధుమోహన్, జనగామ సిఐ ఏ శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సిపిఎం టౌన్ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా మధుమోహన్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరోనా లాంటి అనేక కొత్త కొత్త వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వేలకు వేలు పెట్టి ప్రైవేట్ వైద్యాన్ని చేయించుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి సందర్భంలో సిపిఎం పార్టీ ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపి ఇలాంటి మెగా వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఆసుపత్రి వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను జనగామ ప్రాంత ప్రజలకు మరింత విస్తృత పర్చాలని వారు కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యాల దృష్టిలో పెట్టుకొని వైద రంగానికి ఎక్కువ నిధులు



బడ్జెట్లో కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఇర్రి అహల్య, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, డాక్టర్లు. పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత బాల్నె వెంకట మల్లయ్య, కళ్యాణం లింగం, నాయకులు తూడి దేవదానం, బూడిది అంజమ్మ, శాఖ కార్యదర్శిలు చీర రజిత, కొండ వరలక్ష్మి, వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్, రాగల అంజయ్య, చీర శీను, బూడిది సంపత్, మంతపురి మధు, మేడ ఆనందం, కళ్లెం కుమార్, మేడ నరసింహులు, ప్రజ్ఞాపురం చంద్రయ్య పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరిస్తామన్న మంత్రి హరీష్ రావు

### వినతి పత్రం సమర్పించిన పోచబోయిన శ్రీహరి యాదవ్ నాయకత్వంలోని రాష్ట్ర బృందం

**హైదరాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** శుక్రవారం గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం (జికెఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మాత్యులు తన్నీరు హరీష్ రావు ని హైదరాబాద్ లోని వారి నివాసం లో కలవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో యాదవులు మరియు కురుమలు గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్తూ వినతి పత్రాన్ని సమర్పిస్తూ రానున్న బడ్జెట్లో గొల్ల కురుమల యొక్క పాత్ర ఉండేలాగా బడ్జెట్ను తీర్చిదిద్దాలని వారికి విన్నవించడం జరిగింది. విన్నవించిన సమస్యలలో తెలంగాణ రాష్ట్ర మంతట 75% గొర్రెల పంపిణీ పథకాన్ని నగదు బదిలీ రూపంలో ఇవ్వాలని, గతంలో ఎన్సీడీసీ లో తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని, తనఖాపడ్డ ఆస్తులను



విడిపించాలని లేదా వన్ టైం సెటిల్మెంట్ కింద రుణాలను కట్టే విధంగా అవకాశం ఇవ్వాలని, రాష్ట్రంలో రెండు మండలాలకు ఒకటి చొప్పున గొర్రెల మేకల మార్కెట్లను ఏర్పాటు చేస్తూ, ఒక్కొక్క మార్కెట్ కు ఐదు కోట్ల రూపాయల నిధులను కేటాయించి నిర్మాణాలను చేపట్టాలని, గొర్రెల కాపర్లు ప్రమాదవశాత్తు చనిపోతే ఇచ్చేటటువంటి ఎక్స్గ్రేషన్ 5 లక్షల రూపాయలు వెంటనే అమలుపరచాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 18 సంవత్సరాలు నిండి ఆసక్తి కలిగిన ప్రతి గొల్ల కురుమ యువతకు పథకంలో భాగస్తులను చేయాలని, విన్నవించడం జరిగింది. దానికి మంత్రిగారు స్పందిస్తూ ఎక్స్ గ్రేషియాకు సంబంధించినటువంటి 5 లక్షల రూపాయలను ఈ బడ్జెట్ సెషన్ లోనే అమలు పరుస్తామని, గొర్రెల మరియు మేకల మార్కెట్లకు సంబంధించి సుమారు 100 కోట్లను కేటాయించి మీట్ ప్రాసెసింగ్ యూనిట్లను, మార్కెట్ల నిర్మాణాలను దశలవారీగా చేపడతామని, ఎన్సీడీసీకి సంబంధించి మాఫీ లేదా ఎన్సిడిసిలో తీసుకున్న లోన్ సబ్సిడీ అమలుపరుస్తూ ప్రిన్సిపుల్ ఎమౌంటును కట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. యాదవులు, కురుమల ఎడల తెలంగాణ ప్రభుత్వం చూపెడుతున్న ప్రేమను మేము ఎంతో అభిమానిస్తున్నామని ప్రత్యేక ధన్యవాదాలు తెలియపరచి వివిధ జిల్లాల నుండి వచ్చినటువంటి సంఘ నాయకులు అందరూ వారికి ప్రత్యేక అభివందనములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తో పాటు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గుండెబోయిన అయోధ్య యాదవ్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాల్వ మల్లేశం యాదవ్, దేశబోయిన సూర్య నారాయణ యాదవ్ యాదాద్రి భువనగిరి జిల్లా, రాష్ట్ర నాయకులు శిలారపు పర్వతాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ 2వ, 4వ మరియు 6 వ సెమిస్టర్ లో
# రీ-అడ్మిషన్ పొందటానికి నోటిఫికేషన్

**హన్మకొండ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ రెండవ, నాల్గవ మరియు అరవ సెమిస్టర్ లో రీ-అడ్మిషన్ పొందటానికి నోటిఫికేషన్ ను రిజిస్ట్రార్ ఆచార్య టి. శ్రీనివాస రావు విడుదల చేసారు. డిగ్రీ 2వ, 4వ మరియు 6వ సెమిస్టర్ లో రీ-అడ్మిషన్ పొందగోరు విద్యార్థులు సంబంధిత కళాశాల నుంచి దరఖాస్తులు ఫిబ్రవరి 28 వ తేది వరకు రిజిస్ట్రార్ గారి కార్యాలయానికి పంపవచ్చు అని, అదే విధంగా రూపాయలు1200/- (పన్నెండు వందలు మాత్రమే) ఆన్లైన్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నం. 52026911837బీ ఐఫ్ఎస్సి నంబర్ SBIN0020262 ప్రాసెసింగ్ నిమిత్తం చెల్లించాలని, సంబంధిత కళాశాల ల ప్రిన్సిపాల్ విద్యార్థులు అర్హత, హాజరుశాతం, ఆల్మనాక్ ఆధారంగా దరఖాస్తులు పంపించ వలసి వస్తుంది అని, మరిన్నివివరాల కొరకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.kakatiya.ac.in విజిట్ చేయాలని తెలిపారు.

# జనగామ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

### ఇచ్చిన బీ.ఆర్.యస్. అసమ్మతి కౌన్సిలర్ లు

**జనగామ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్ ను కలిసి మున్సిపల్ చైర్మన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల



రాంప్రసాద్ లపై అవిశ్వాస తీర్మానం బీ.ఆర్.యస్ అసమ్మతి కౌన్సిలర్ లు శుక్రవారం ఇచ్చారు. మొత్తం 19 మంది కౌన్సిలర్ లు సంతకాలు చేసిన అవిశ్వాస తీర్మానంను అదనపు కలెక్టర్ కు అందజేశారు. అవిశ్వాసము పై సంతకాలు చేసిన వారిలో బీ.ఆర్.యస్. నుండి 11, కాంగ్రెస్ నుండి 8 మంది కౌన్సిలర్ లు ఉన్నారు.

## కంచనపల్లి గ్రామంలో
# సమస్యల విలయతాండవం

**జనగామ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** జనగామ జిల్లా జనగామ జిల్లా కేంద్రంలోని రఘునాథపల్లి మండలంలో కంచనపల్లి గ్రామం సమస్యల వలయాల్లో



విలయతాండవం చేస్తున్నాయి. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ రాపోలు రామ్మూర్తి మాట్లాడుతూ కంచన పల్లి గ్రామంలో వైకుంఠధామం నిర్మించి మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ఓపెనింగ్ నోచుకోవడం లేదు స్మశాన వాటికకు స్థలం లేక గ్రామంలో రోడ్డు పక్కన శవాలను కాల్చడంతో గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదు. గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అసంపూర్తిగా నిర్మించి అర్హులైన పేదలకు కాకుండా ఇష్టానుసారంగా కేటాయిస్తున్నారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కరెంటు సౌకర్యం రోడ్లు మరియు నీటి సౌకర్యం లేదు. వైకుంఠధామానికి వెంటనే రోడ్డు శాంక్షన్ చేసి, కెనాలి పై వంతెన నిర్మించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## నేడు చాచా నెహ్రూనగర్‌లో
# ఉచిత వైద్య, ఔషధ శిబిరం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** ఈ రోజు శనివారం ఫిబ్రవరి 04 బన్సీలాల్ పేట డివిజన్ చాచా నెహ్రూ నగర్ లో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సహకారంతో ఉచిత వైద్య, ఔషద శిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు జనహిత సేవా ట్రస్ట్

Advent International GLOBAL PRIVATE EQUITY
cohance lifesciences

**Cohance Lifesciences Ltd.**

**వారి CSR సహాయ సహకారముతో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వారి వైద్య బృందంచే జనహిత సేవ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్నరు.**

**ఉచిత వైద్య శిబిరం**


ప్రతినిధులు పేర్కొన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు కొనసాగే ఈ శిబిరంలో నారాయణ మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసన్, గైనకాలజీ, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్, తదితర వైద్య నిపుణులు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను కూడ ఇస్తారని వారు వివరించారు. బన్సీలాల్ పేట డివిజన్ లోని సీసీ నగర్, బండ మైసమ్మనగర్, బోయిగూడ తదితర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## కేటీఆర్ సారు...

## బడ్జెట్‌లో అనాథలకు నిధులు కేటాయించండి..

**మంత్రి కేటీఆర్‌కు ట్విట్టర్ లో వినతి**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో రోడ్ల పక్కన అనాధలు, అభాగ్యులు చాలా దుర్భర పరిస్థితుల్లో జీవనం సాగిస్తున్నారని, వీరికి శాశ్వత ఆవాసం, ఉపాధి కోసం ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించాలని, ప్రత్యేక శాఖ ను ఏర్పాటు చేయాలని కోరుతూ పద్మారావునగర్ కు చెందిన స్కై ఫౌండేషన్ సంస్థ రాష్ట్ర మంత్రి కేటీఆర్ కు పంపిన ట్విట్టర్ లేఖ లో కోరింది. తెలంగాణ రాష్ట్రం అనేక అంశాల్లో దేశంలోనే నెంబర్ వన్ గా ఉందని చెప్పే మీరు..ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ లో అనాథల కోసం క్షణం ఆలోచించి, వారి సంక్షేమానికి నిధులు కేటాయిస్తూ, వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించాలని విజ్ఞప్తి చేశారు. అనాథల కోసం ప్రత్యేక బడ్జెట్ పెట్టి, దేశానికే మీరు ఆదర్శంగా నిలవాలని స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ వై.సంజీవ్ కుమార్ మినిస్టర్ కేటీఆర్ ను కోరారు.




## కళాతపస్వి కె. విశ్వనాథ్ మృతి

## జరసం కొవ్వొత్తులతో నివాళులు

**జనగామ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** కళాతపస్వి కే విశ్వనాథ్ మృతికి జనగామ రచయితల సంఘం శుక్రవారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు.



జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు కవులు మాట్లాడుతూ.... వెండితెర పై విశ్వనాథ్ నిర్మించిన చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయని అన్నారు. సందేశాత్మక చలనచిత్రాలు నిర్మించడంలో విశ్వనాథ్ కు సాటి ఎవరూ లేరని ఈ సందర్భంగా కొనియాడారు. విశ్వనాథ్ మృతి చలనచిత్ర రంగానికి కళామతల్లి కి తీరని లోటని ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కవులు జి. కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, పొట్టబత్తిని భాస్కర్, తొలుపునూరి రామచంద్రం, చిలుమోజు సాయికిరణ్, చాపల మహేందర్, అంబాల శివనాద్ గౌడ్, మసురం రాజేంద్రప్రసాద్, బుదారపు లావణ్య, వుప్పుల వసంత, నల్లనాగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబారిపేట కొండలలో నెలకొన్న

## కామితఫలదా గోవిందుడికి బ్రహ్మోత్సవాలు

**జగిత్యాల ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేటలో 200సం. చరిత్ర కలిగి స్వయంభూ గా వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఈ నెల 05న అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు మరియు




స్వామి వారి కళ్యాణం నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 03న ఉత్సవాలు ప్రారంభం మొదలు కాగా 04 న శాంతి పాదం, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పున్యాహవచనం, రక్షాబంధనం, నవగ్రహస్థాపన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నారు. 5న ఆదివారం ప్రత్యేక మంటపం పై స్వామి వార్ల కళ్యాణం నిర్వహించనున్నారు తదనంతరం రథోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా భక్తులందరూ విశేష సంఖ్యలో హాజరై ఆ భగవంతుడి కృప కు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## తిరుమలలో ఆటోమెటిక్ లడ్డూ యంత్రాల ఏర్పాటు

**తిరుమల ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** తిరుమలలో లడ్డూ తయారీ కోసం రూ 50 కోట్లతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారుచేసిన యంత్రాల వ్యవస్థ డిసెంబరు నాటికి అందుబాటులోకి వస్తుందని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి వెల్లడించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలోనే టాప్ 1 స్థాయిలో తిరుమల మ్యూజియంను డిసెంబరు నాటికి సిద్ధం చేస్తామని తెలిపారు. ఇటీవల రథసప్తమి ఉత్సవంలో లక్షలాది మంది భక్తులకు అన్నప్రసాదాలు, టీ, కాఫీ, పాలు, అల్పాహారాలు అందించామని వెల్లడించారు . ఓ భక్తుడు ఇచ్చిన రూ.23 కోట్ల విరాళంతో తిరుమలలో నిర్మించిన నూతన పరకామణి భవనంలో ఫిబ్రవరి 5న కానుకల లెక్కింపు ప్రారంభంకానుందని వెల్లడించారు. తిరుమల శ్రీవారి ఆలయ ఆనందనిలయం బంగారు తాపడం పనులను ఆరు నెలల పాటు వాయిదా వేస్తున్నా'మని , త్వరలో మరో తేదీ నిర్ణయించి ప్రకటిస్తామన్నారు. భక్తులకు మరింత మెరుగైన డిజిటల్ సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా టీటీదేవస్థానమ్స్ పేరుతో మొబైల్ యాప్‌ను ప్రారంభించామని పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌లో సాయంత్రం 6 నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రసారమవుతున్న గరుడపురాణం భక్తుల మన్ననలు పొందుతుందని వివరించారు

# సీనియర్ సిటిజన్స్ రక్షణకు ప్రాధాన్యమిస్తాం

**జిల్లా ఎస్పీ భాస్కర్**

**జగిత్యాల ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** సీనియర్ సిటిజన్స్ రక్షణకు మరింత ప్రాధాన్యమిస్తామని జిల్లా ఎస్పీ భాస్కర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధులు కొత్తగా ఎస్పీగా భాధ్యతలు చేపట్టిన భాస్కర్ కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ సిటిజన్స్ చట్టం అవగాహన పుస్తకాన్ని ఎస్పీ ఆవిష్కరించారు. ఎస్పీ కి సీనియర్ సిటిజన్స్ సమస్యలపై హరి ఆశోక్ కుమార్, జీ.ఆర్. దేశాయ్ లు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.... వయోవృద్ధుల సంరక్షణ బాధ్యత పిల్లలదేనని, వేధింపులకు, నిరాదరణకు గురిచేసిన వారు వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం ప్రకారం శిక్షార్హులే నన్నారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులు సీనియర్ సిటిజన్లపై వేధింపులు, రక్షణ సమస్యలు వచ్చినా ఫిర్యాదు చేస్తే తగు చర్యలు పోలీసు శాఖ పరంగా తీసుకుంటామని ,తగు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అఆశోక్ కుమార్, గౌరవ సలహాదారు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్. దేశాయ్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత రెడ్డి,



ఎం.డి. యాకూబ్, పట్టణ కార్యదర్శి మానాల కిషన్, నాయకులు డిండిగాల విట్టల్, అశోక్ రావు, యూసుఫ్, సత్యనారాయణ, కొండాపూర్ యాకూబ్, వి. ప్రకాష్, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎందరికో పునర్జన్మ నిచ్చిన సీ.ఎం. సహాయనిధి

**మంత్రి తలసాని**

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయంతో మెరుగైన వైద్యం చేయించుకొని ఎంతో మంది పునర్జన్మ ను పొందారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద అమీర్ పేట డివిజన్ బల్కంపేట కు చెందిన నరేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 2.50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు పత్రాన్ని (ఎల్.వో.సీ) ని నరేష్ కుటుంబ సభ్యులకు మంత్రి శ్రీనివాస్ యాదవ్ మాజీ కార్పొరేటర్ నామన శేషకుమారి తో కలిసి అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఒక భవన నిర్మాణ దారుడి వద్ద పనిచేస్తున్న నరేష్ ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం కోసం మాజీ కార్పొరేటర్ శేషకుమారి సహకారంతో మంత్రి శ్రీనివాస్ యాదవ్ ను కలిసి తమ పరిస్థితిని విన్నవించారు. మంత్రి చొరవతో 2.50 లక్షల రూపాయలు మంజూరు కాగా నేడు నరేష్ తల్లి లక్ష్మమ్మ, భార్య రేఖ కు అందజేశారు. తమకు ఆర్థిక



సహాయం అందించేందుకు కృషి చేసిన మంత్రి శ్రీనివాస్ యాదవ్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్‌రెడ్డీ.. ఎందుకయ్యా భయం?

**నన్ను ఆపడానికి ఇంత మంది పోలీసులా?**

**అబద్ధానికి ప్యాంటూ, షర్టూ వేస్తే అది జగనే: లోకేశ్ నిప్పులు**

**బంగారుపాళ్యం, ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** 'జగన్‌రెడ్డీ.. ఎందుకయ్యా నీకు భయం? నన్ను ఆపడానికి ఇంతమంది పోలీసులా' అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ నిలదీశారు. ఒక్క చాన్స్ ప్లీజ్ అని బతిమాలుకుని ఓట్లు వేయించుకుని ముఖ్యమంత్రి అయిన జగన్ నోరు తెరిస్తే అబద్ధాలే చెబుతున్నాడని ఆరోపించారు. అబద్ధానికి ప్యాంటూ, షర్టూ వేస్తే అది జగనేనని ఎద్దేవా చేశారు. ప్రత్యేక హెూదా, 2.31లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ కేలెండర్, కడప ఉక్కు ఫ్యాక్టరీ, మద్య నిషేధం, వారంలో సీపీఎస్ రద్దు.. ఇలా అన్నింటిపైనా అబద్ధాలే చెప్పారని దుయ్యబట్టారు. శుక్రవారం చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి గ్రామంలోని మొగిలీశ్వరాలయంలో పూజల అనంతరం 8వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించారు. సాయంత్రం బంగారుపాళ్యం నాలుగు రోడ్ల కూడలిలో భారీగా హాజరైన ప్రజలనుద్దేశించి ప్రసంగించేందుకు సిద్ధమవుతుండగా సభకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన వాహనంపైకి ఎక్కకుండా రోడ్డుపక్కన ఉన్న భవనంపైకి చేరుకుని బాల్కనీ నుంచీ ప్రసంగించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పాయాత్ర ఆపబోనని, పవన్ కల్యాణ్ వారాహి కూడా ఆగదని స్పష్టం చేశారు. 'ఇప్పటివరకు చంద్రబాబును ఒకవైపే చూశారు.. రెండోవైపు చూడొద్దు. నా తల్లిని అవమానించారు. వడ్డీతో చెల్లిస్తా. బీ కేర్ ఫుల్..' అని నిప్పులు చెరిగారు. 'హూ కిల్డ్ బాబాయ్' అని లోకేశ్ పదేపదే ప్రశ్నించి.. 'జగన్ కిల్డ్ బాబాయ్' అన్న సమాధానం జనం నుంచి రాబట్టారు. వివేకా హత్యకేసులో కడప ఎంపీ, సీఎం తమ్ముడు అవినాశ్‌రెడ్డికి సీబీఐ నోటీసులు పంపితే జగన్ ఢిల్లీకి పారిపోయారన్నారు. పాదయాత్ర ప్రశాంతంగా సాగుతుంటే.. సభ పెడితే శాంతిభద్రతల సమస్య ఏర్పడుతుందని డీఎస్పీ చెబుతున్నారని.. ఇంతవరకు ఒక అద్దం గానీ, పూలకుండీ గానీ పగిలిందా అని ప్రశ్నించారు. సాక్షి జీతగాడు, పవర్ బ్రోకర్ సజ్జల రామకృష్ణారెడ్డే తన పాదయాత్రను ఆపమని డీఎస్పీకి ఫోన్ చేసి ఉంటారని వ్యాఖ్యానించారు. పోలీసులకు కూడా జగన్ టీఏ, డీఏలు ఇవ్వడం లేదన్నారు. మీ తరపున పోరాడుతున్న తనను ఆపడం ఎంత అన్యాయమో ఆలోచించాలని కోరారు. అడ్డంకులు కలిగిస్తే ఉద్యమిస్తామన్నారు. తన తండ్రి, తాతలాగా మంచివాడిని కాదని, వైసీపీ వారిపాలిట మూరు?డినని చెప్పారు. 'ఎన్నికల ప్రచారంలో అన్నీ పెంచుకుంటూ పోతానని హామీ ఇస్తే సంక్షేమ పథకాల లబ్ధిపెంచుతారని జనం ఆశపడ్డారు. అయితే అధికారంలోకి వచ్చాక పెట్రోలు, వంట గ్యాస్, నిత్యావసరాల ధరలు, కరెంటు బిల్లులు, ఆర్టీసీ చార్జీలు, చెత్త పన్ను.. ఇలా అన్నింటినీ పెంచుతూ పోతున్నారు. చివరకు పీల్చే గాలికీ ట్యాక్స్ అంటారేమో' అని అనడంతో నవ్వులు విరిశాయి.

**100కి.మీ. పూర్తి.. పైలాన్ ఆవిష్కరణ**

శుక్రవారం సాయంత్రం 6.45 గంటలకు బంగారుపాళ్యం శివార్లకు చేరుకోవడంతో యువగళం పాదయాత్ర వంద కిలోమీటర్లు పూర్తి చేసుకుంది. పాదయాత్రలో ఇది తొలి మైలురాయి కావడంతో అక్కడ స్థానిక నేతలు ఏర్పాటు చేసిన ప్రత్యేక పైలాన్‌ను లోకేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆస్పత్రికి కిడ్నీ రోగుల కోసం డయాలసిస్ పరికరాలను ఉచితంగా అందజేశారు. 8వ రోజు ఆయన 12.3 కిలోమీటర్లు నడిచారు. తొలిరోజు నుంచీ శుక్రవారానికి మొత్తం 103కిలోమీటర్లు యాత్ర పూర్తిచేశారు. శుక్రవారం బలిజపల్లిలో గ్రామస్తులతో, రైతులతో కొద్దిసేపు ముచ్చటించారు. దళితవాడకు చెందిన తలారి చిన్నప్ప గతేడాది జనవరి 12న ఏనుగుల దాడిలో మృతి చెందాడని, ఇప్పటివరకూ ప్రభుత్వం నుంచి సాయం అందలేదని అతడి భార్య వాపోయారు. శేషాపురంలో విమలకుమారి అనే మహిళ మాట్లాడుతూ.. కరోనాతో తన కొడుకు చనిపోయాడని, ఇద్దరు మనవరాళ్లుంటే వారిని పోషించలేక కోడలు పుట్టింటికి వెళ్లిపోయిందని కన్నీరు మున్నీరయ్యారు. స్పందించిన లోకేశ్.. ఆ బిడ్డల చదువు బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. దీంతో లోకేశ్‌ను పెద్ద బిడ్డగా భావిస్తానని ఆమె ఉద్వేగానికి లోనయ్యారు.

**మళ్లీ పోలీసుల ఓవరాక్షన్!**

లోకేశ్ పాదయాత్ర సాయంత్రం 4.50 గంటలకు బంగారుపాళ్యంలోని నాలుగు రోడ్లకూడలి వద్దకు చేరుకుంది. టీడీపీ శ్రేణులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. వాహనంపైకెక్కి ప్రసంగించాలని లోకేశ్ అనుకున్నారు. వాహనం ఎక్కబోతుండగా పలమనేరు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి వచ్చి.. బహిరంగ సభకు అనుమతి లేదన్నారు. దీంతో లోకేశ్ పక్కనే ఉన్న భవనంపైకి చేరుకుని బాల్కనీ నుంచీ ప్రసంగించారు. అది ముగిశాక మళ్లీ పోలీసులు ఓవరాక్షన్ చేశారు. పాదయాత్ర సౌండ్ వెహికల్ స్వాధీనానికి యత్నించారు. దీంతో లోకేశ్ పోలీసుల తీరుపై మండిపడ్డారు. శాంతియుతంగా యాత్ర సాగిస్తున్నామని, గొడవలు సృష్టించవద్దని కోరారు. పోలీసులు అధిక సంఖ్యలో లోకేశ్‌ను చుట్టుముట్టడంతో టీడీపీ శ్రేణులు ఆగ్రహావేశాలకు లోనయ్యాయి. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో ఓ టీడీపీ వలంటీరు సొమ్మసిల్లి కిందపడిపోయారు. మరోవైపు.. సౌండ్‌వెహికల్‌లో యువగళం పాటను పెట్టి పార్టీ వలంటీర్లు స్టెప్పులేశారు. ఆ వాహనాన్ని పోలీసులు స్వా?ధీనం



చేసుకుని గంగవరం పోలీసు స్టేషన్‌కు తరలించారు.

**మీరు పోలీసులా.. జగన్‌రెడ్డి ప్రైవేటు సైన్యమా?**

యువగళం పాదయాత్రలో ఈ రోజు బంగారుపాళ్యం మండలం తగ్గువారిపల్లె వద్ద 100కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్నా. తగ్గువారిపల్లెలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం డయాలసిస్ కేంద్రం నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరించాను. బంగారుపాళ్యంలో యువగళం గొంతు నొక్కేందుకు జగన్‌రెడ్డి పోలీసు కుట్రను ప్రత్యక్షంగా చూశాను. జగన్‌రెడ్డి తొత్తులుగా మారిన డీఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అత్యంత కర్కశంగా వ్యవహరించారు. చొక్కాలు చించివేశారు. ఈ దాడిలో గజేంద్ర అనే పసుపు సైనికుడికి తీవ్రగాయాలు కావడంతో వలంటీర్లు ఆస్పత్రికి తరలించారు. క్రమశిక్షణకు మారుపేరైన మా కార్యకర్తలు అత్యంత సంయమనంతో వ్యవహరించారు. డీఎస్పీ సు?ధాకర్‌రెడ్డిని ఒక ప్రశ్న అడుగుతున్నా.. మీరు ప్రజలకు రక్షణ కల్పించే పోలీసులా లేక జగన్‌రెడ్డి కోసం నియమితులైన ప్రైవేటు సైన్యమా?

## కళతపస్వి మృతి

## తెలుగు జాతికి తీరని లోటు

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** ప్రముఖ దర్శకులు, కళా తపస్వి విశ్వనాథ్ మృతి చాలా బాధాకరమని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సాంప్రదాయాలు, కళల విశిష్టతను చాటి చెప్పే విధంగా అనేక చిత్రాలను నిర్మించిన గొప్ప దర్శకులు అన్నారు. కుల వ్యవస్థ, వరకట్నం వంటి సామాజికస్పృహ కల్పించే అనేక చిత్రాలను నిర్మించారని చెప్పారు. తెలుగుదనం ఉట్టిపడే విధంగా కూడా దాదాపు 60 కి పైగా చిత్రాలకు దర్శకత్వం వహించారని వివరించారు. శంకరాభరణం, సాగర సంగమం, సిరివెన్నెల, స్వర్ణకమలం వంటి అనేక గొప్ప గొప్ప చిత్రాలు ఆయనకు ఎంతో గుర్తింపు తీసుకొచ్చాయని చెప్పారు. విశ్వనాథ్ మృతి తెలుగు సినీ పరిశ్రమకే కాకుండా అభిమానులకు కూడా తీరని లోటు అని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు.



## కీసర గుట్ట బ్రహ్మోత్సవాల

## సందర్భంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ ఐపిఎస్**

**రాచకొండ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** కీసరగుట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ ఐపిఎస్







బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వస్తారు కనుక కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, వృద్దులు, పిల్లల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు, అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సౌకర్యార్థం డాక్టర్ల బృందం తో పాటు అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచనున్నట్లు తెలియజేశారు. భక్తులు, పోలీసులు వారికి సహరించాలని, ప్రశాంతంగా దేవుడు దర్శనం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి డి. జానకి ఐపిఎస్, కుషాయిగూడ ఏసిపి వై. వెంకట్ రెడ్డి, కీసర ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు మరియు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## ప్రముఖ సినీ దర్శకులు,

## కళాతపస్వి విశ్వనాథ్ మృతి


**బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి**

**హైదరాబాద్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** తెలుగు సినిమా పరిశ్రమ ప్రముఖ దర్శకులు, బహుముఖ ప్రజ్ఞాశాలి, కళా తపస్వి కే. విశ్వనాథ్ మృతి చెందడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సినీ కళామతల్లి ముద్దుబిడ్డ, అనేక చారిత్రాత్మమైన , సమాజానికి సందేశాత్మక చిత్రాలను అందించిన దర్శకులు విశ్వనాథ్ మన మధ్య ఇక లేరంటే జీర్ణించుకోవడం కష్టమని వినోద్ కుమార్ పేర్కొన్నారు. విశ్వనాథ్ మరణం యావత్ చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటు అని వినోద్ కుమార్ అన్నారు. విశ్వనాథ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు వినోద్ కుమార్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.




## ఘనంగా ఇంద్రనీల్ జన్మదిన వేడుకలు

**సైదాపూర్ ఫిబ్రవరి 03 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల కేంద్రంలో ఇంద్రనీల్ బాబు 29వ జన్మదిన వేడుకలు సైదాపూర్ బస్టాండ్ ఆవరణలో




స్వీట్ హౌస్ ముందర ఇంద్రనీలతోపాటు జడ్పీ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు సొసైటీ చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి ఇంద్రనీలు బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ రాజు మైపాల్ రెడ్డి సీనియర్ బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, రవిందర్ రెడ్డి, నాయకులు పిడిశెట్టి రాజు బత్తుల లక్ష్మీనారాయణ, యువ నాయకులు విప్లవ కుమార్ రాజు, ఉపసర్పంచ్ హరీష్, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మనమధ్యే తచ్చాడే పాత్రలు



## అవే విశ్వనాథ్ సినిమా కథలు

సినిమాలను ఆహ్లాదం కోసమే కాదు.. ఆలోచించేవిధంగా కూడా తీయోచ్చని తెలుగు సినిమా స్థాయిని పెంచిన దర్శకుడు కే. విశ్వనాథ్ గారు. ఆయన సినిమాలు మనతో మాట్లాడతాయి, ప్రశ్నిస్తాయి, కష్టపడితే విజయం మనదే అనే ధైర్యాన్నిస్తాయి. సమాజంలోని సమస్యలే ఆయన సినిమాలు. ఆచారాలకంటే మనవత్యం గొప్పదని 'శంకరాభరణం'తో చాటి చెప్పాడు. మనుషులను విడదీసే కుల వ్యవస్థను నిర్మూలించాలని 'సప్తపది' తెరకెక్కించాడు. కష్టపడితే ఏదైనా సాధించొచ్చు అని 'స్వయంకృషి'తో తెలియజేశాడు. అవినీతి అక్రమాలను ఎదుర్కోవడానికి హింస మార్గం కాదని, శాంతియుత మార్గమే సరైనదని 'సూత్రధారులు' సినిమాతో భోదించాడు. ఇలా చెప్పుకుంటూ పోతే కళాతపస్వి జ్ఞానంలో నుండి వచ్చిన ప్రతీ కథ ఒక పాఠమే. తొలి సినిమా ఆత్మగౌరవం నుండి దర్శకుడిగా వందకు వంద మార్కులు సంపాదించుకున్నాడు. గొప్ప దర్శకుడు అవ్వాలంటే వందలకు పైగా సినిమాలు తీయక్కర్లేదు. వంద మంది గుర్తుపెట్టుకునే సినిమా తీయాలి అని ఆయన సినిమాలు చూస్తే తెలుస్తుంది. ఆయన ఫిల్మోగ్రఫిలో ప్రతీ సినిమా ఒక అద్భుతమే. 'ఆత్మగౌరవం' సినిమాతో దర్శకుడిగా తన సినీ ప్రయాణాన్ని మొదలు పెట్టిన కళాతపస్వి.. ఐదు దశాబ్దాల్లో 50పైగా చిత్రాలను తెరకెక్కించాడు. తొలి సినిమాతోనే ప్రతిభగల దర్శకుడిగా ముద్ర వేసుకున్నాడు. శంకరాభరణం, సప్త పది, సిరిసిరి మువ్వలు, స్వాతి ముత్యం, సాగర సంగమం, స్వయం కృషి వంటి పలు సినిమాలతో తెలుగు సినిమా స్థాయిని పెంచాడు. ఇక కే. విశ్వనాథ్ గారి చివరి చిత్రం శుభప్రదం. శ్రీకాంత్‌తో 'స్వరాభిషేకం' తర్వాత దాదాపు ఆరేళ్లు గ్యాప్ తీసుకుని 'శుభప్రదం' సినిమాను తెరకెక్కించాడు. అల్లరి నరేష్, మంజారి ఫడ్నిస్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా 2010 జూలై 16న రిలీజైంది. కమర్షియల్‌గా ఈ సినిమా అంతగా ఆడకపోయినా.. విమర్శకుల నుండి ప్రశంసలు పొందింది. ఇదే కళాతపస్వి మెగాఫోన్ పట్టిన చివరి చిత్రం. ఇక నటుడుగా దాదాపు 31 సినిమాల్లో నటించాడు. ఆయన నటించిన చివరి చిత్రం 'హైపర్'. ఈ సినిమాలో సీ.ఎం పాత్రలో నటించాడు. తెలుగులోనే కాకుండా హిందీలోనూ విశ్వనాథ్ పలు సినిమాలకు దర్శకత్వం వహించాడు.












## అన్‌స్టాపబుల్‌లో అదరగొట్టిన పవన్ కళ్యాణ్




పవన్ కళ్యాణ్ అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్న అన్ స్టాపబుల్ ఎపిసోడ్ వచ్చేసింది. గురువారం రాత్రి 9 గంటలకు ఆహాలో విడుదలైన ఈ పవర్ ప్యాక్ ఎపిసోడ్ కు ఊహించిన దానికన్నా ఎక్కువ రెస్పాన్స్ వచ్చింది. ఈ దెబ్బతో.. ప్రభాస్ ఫ్యాన్స్ క్రియేట్ చేసిన రికార్డ్స్ ను పవన్ అభిమానులు బద్దలు కొట్టారు. ఇదివరకే విడుదలైన ఈ ఎపిసోడ్ గ్లిప్స్, ప్రోమో.. పవన్ మేనియాను రెట్టింపు చేశాయి. ఆడియన్స్ ఎక్స్?పెక్టేషన్స్ కు తగ్గట్టే ఎపిసోడ్ కూడా ఉంది. ఇద్దరు టాప్ మోస్ట్ సీనియర్ హీరోలు ఒకే వేదికపై కనిపించడం ఇదే తొలిసారి. ఎప్పటిలాగే బాలయ్య చేసిన అల్లరి ఈ ఎపిసోడ్ కు ప్లస్ పాయింట్. బాలయ్య అడిగిన క్వశ్చన్స్ కు పవన్ ఇచ్చిన పంచ్, ఫన్నీ వన్ లైన్ జవాబులు ఆడియన్స్ ను అలరించాయి. హాట్ టాపిక్ గా ఉన్న పవన్ మూడు పెళ్లిళ్లకు ఇందులో జవాబు దొరికింది. దీని గురించి బాలయ్య అడగగా.. ఇద్దరి భార్యలకు చట్ట ప్రకారం విడాకులిచ్చాకే మూడో పెళ్లి చేసుకున్నానని పవన్ కళ్యాణ్ జవాబిచ్చాడు. ఈ ఎపిసోడ్ లో పవన్ వ్యక్తిగత జీవితం, రాజకీయాలు, తర్వాత చేయబోయే సినిమాల గురించి ముచ్చటించారు. పవన్ ప్రస్తుతం నటిస్తున్న హరిహరవీరమల్లులోని హీరోయిన్ నిధి అగర్వాల్ ఈ ఎపిసోడ్ లో వీడియో కాల్ చేసి మాట్లాడుతుంది. సర్ప్రైజ్ గా సాయి ధరమ్ తేజ్ ఎంట్రీ ఇస్తాడు. ఆహా.. రెండవ ఎపిసోడ్ గురించి 'పవర్ స్టోర్మ్ లోడింగ్ సూన్' అని హింట్ ఇచ్చారు.


## యాక్షన్ ఓరియంటెడ్ సినిమా మైఖేల్


### హీరో సందీప్ కిషన్ వెల్లడి

పదమూడేళ్ల కెరీర్‌లో ఫస్ట్ టైమ్ యాక్షన్ ప్యాక్డ్ క్యారెక్టర్‌లో కనిపిస్తున్నా అన్నాడు సందీప్ కిషన్. రంజిత్ జయకోడి దర్శకత్వంలో తను నటించిన 'మైఖేల్' చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా సందీప్ చెప్పిన విశేషాలు. ఇదొక యూనిక్ స్టోరీ. చాలా వైల్డ్‌గా, కొత్త నెరేటివ్ స్టయిల్‌లో ఉంటుంది. నేను అగ్రెసివ్‌గా కనిపిస్తాను. యాక్షన్ చాలా ఫ్రెష్‌గా, రియలిస్టిక్ వైబ్‌తో ఉంటుంది. విజువల్‌గా ఎక్సయిటింగ్‌గానూ ఉంటుంది. ఇందులో ఉన్న సీన్స్ నిజంగా జరిగితే ఎలా ఉంటుందని ఊహించి చేశా. యాక్షన్‌తో పాటు ఎమోషన్స్ కూడా బలంగా ఉంటాయి. ఈ సినిమాలో అందరూ బ్యాడ్ గయ్స్. బ్యాడ్ పీపుల్స్ మధ్య జరిగే ప్రేమ కథ ఇది. ఇందులో డార్క్ కామెడీ ఉంటుంది. 'మైఖేల్'కి ఫ్రెండ్స్ ఎవరూ ఉండరు. ఎవరితో మాట్లాడడు. విజయ్ సేతుపతి, వరలక్ష్మి శరత్‌కుమార్ జంటగా కనిపిస్తారు. వీళ్లిద్దరి పాత్రలు హైలైట్. గౌతమ్ మీనన్ క్యారెక్టర్ ఫ్రెష్‌గా ఉంటుంది. అలాగే వరుణ్ సందేశ్ కూడా ఇలాంటి పాత్ర ఎప్పుడూ చేయలేదు. దివ్యాంశ కౌశిక్ పాత్ర కూడా ట్రిక్కీగా ఉంటుంది. వీళ్ళంతా కథ, దర్శకుడిపై నమ్మకంతోనే నటించారు. స్క్రీన్‌ప్లే ఊహించిన దానికంటే సర్‌ప్రైజ్‌గా ఉంటుంది. నిర్మాతలు భరత్ చౌదరి, పుస్కూరు రామ్మోహన్ రావు సపోర్ట్‌తో 'మైఖేల్'ని సక్సెస్ చేయడమే టా÷–గ్గ÷ట్‌గా వర్క్ చేశాం. ఈ కథకి పాన్ ఇండియా కెపాసిటీ ఉంది. అందుకే అన్ని భాషల్లో రిలీజ్ చేస్తున్నాం. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నేనే డబ్బింగ్ చెప్పా. ఈ జర్నీని చాలా ఎంజాయ్ చేశా. బరువు తగ్గడంతో పాటు స్కూబా డైవింగ్ నేర్చుకున్నాను. ఇక ప్రస్తుతం భైరవ కోన, బడ్డీ, కెప్టెన్ మిల్లర్ సినిమాలు చేస్తున్నా. ఈ మూడు డిఫరెంట్ స్టోరీలే. దీనితో పాటు 'ఫ్యామిలీ మ్యాన్ 3' ఉంది. అలాగే త్వరలోనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ అనౌన్స్‌మెంట్ రాబోతుంది.



## మహేశ్‌బాబు షూట్లో పాల్గొనని పూజా





తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న పూజాహెగ్డే, మరోవైపు బాలీవుడ్‌లోనూ సత్తా చాటుతోంది. ప్రస్తుతం ఆమె మహేష్ బాబుకి జంటగా నటిస్తోంది. త్రివిక్రమ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. అయితే పూజాహెగ్డే మాత్రం షూటింగ్‌కు బ్రేక్ ఇచ్చి పెళ్లి పనుల్లో బిజీగా గడిపింది. ఇటీవల తన అన్నయ్య రిషబ్ హెగ్డే పెళ్లి జరిగింది. మ్యారేజ్ ఈవెంట్‌లో చీరకట్టుతో ఇంప్రెస్ చేసిన పూజాహెగ్డే.. సంగీత్ ఫంక్షన్‌లో లెహెంగాలో మెరిసింది. ఇందుకు సంబంధించిన ఫొటోస్‌తో పాటు.. ఈ ఫంక్షన్‌లో ఆమె చేసిన డ్యాన్స్‌కు అభిమానులు ఫిదా అవుతున్నారు. మొత్తానికిలా ఫ్యామిలీ ఈవెంట్‌లో ఫుల్ ఎంజాయ్ చేసింది పూజ. ఇక లాస్ట్ ఇయర్ రాధేశ్యామ్, ఆచార్య, బీస్ట్, సర్కస్ చిత్రాలు ఆమెను నిరాశ పరిచాయి. దీంతో సల్మాన్ ఖాన్ సినిమా 'కిసీ కా భాయ్ కిసీ కి జాన్'తో తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కాలని ఆశపడుతోంది. ఏప్రిల్ 21న ఈ చిత్రం విడుదల కానుంది. ఆల్రెడీ తమిళంలో హిట్ అయిన 'వీరమ్'కి రీమేక్ కావడం, సల్మాన్‌కి సెంటిమెంట్ అయిన ఈద్ సీజన్‌లో వస్తుండడంతో అంచనాలు ఎక్కువగానే ఉన్నాయి. మరి పూజ ఆశలు ఎంతవరకూ ఫలిస్తాయో చూడాలి!

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com